శెషన్సుజడ్జిగారగు దివానుబహద్దరు కె. పి. లక్ష్మణరావుగారు తమ్మారావు వృద్ధుడనియు, ఆక్షేపింపబడిన పుస్తకములు దాచకుండగ బహిరంగముగా యితరపుస్తకములతోపాటు కలపియుంచెననియు, ఆయనకు ఈ గ్రంథములు ప్రభుత్వమువారిచే నిషేధింపబడిన వన్న విషయము ఆయనకు తెలియుండకపోవచ్చునని నమ్మకచ్చునన్ని ఈగ్రంథము లంచినందులకు తమ్మారావు తన తృణమాత్ర తెలియచేసెనన్నిని, ఇదివరకు 26-2-32 సం॥ తేదీనుండి 8-3-1932 వరకు 8 మాండులోను 8-3-1932 నుండి 14-3-1932 వరకున్ను జైలులోనుండి అనుభవించిన శిక్ష ఈకేసులో చాలునన్ని అభిప్రాయపడి తమ్మారావుగారిమీద విధించిన మిగత శిక్ష రద్దుచేసిరి.

సీతానగరం ఆశ్రమము బండిఎడ్లు వేలమగుట

సీతానగరంలో 18 వ జనవరి తేదీని పోలీసువారు స్వాధీనము చేసికొని రాజమండ్రి తీసికొనివచ్చిన ఆస్తిలో ఆశ్రమము తాలూకుబండిన్ని రెండు ఎడ్లున్ను నిన్న సాయంత్రము రాజమండ్రి జాయంటు మేజస్ట్రీటుగారు వేలంచేసిరి. 165 రూపాయలకు వేలంలో అమ్మబడెను.

డాక్టరు సుబ్రహ్మణ్యంగారి కేసుకు వాయిదా

డాక్టరు సుబ్రహ్మణ్యం నాళం భీమరాజుగార్లపై రాజమండ్రి జాయింటుమేజస్ట్రీటుగారి కోర్టులో విచారణ జరుగుచున్న కేసు ఈనెల 28 వ తేదీని విచారణకు రాగా ఆ తేదీని జాయింటు మేజస్ట్రేటు గారగు పి. వి. బాలకృష్ణయ్యగారు ఎం. ఏ. ఐ. సి. యస్ గారు ఈకేసు జిల్లా మేజస్ట్రేటుగారి ఫైలుకు ట్రాంసఫరు చేసికొనవలసినదని కోరుచు తమంతటతామే జిల్లా మేజస్ట్రేటుగారికి వ్రాయుచున్నామనియు జిల్లా మేజస్ట్రేటుగారా యుత్తర్వు నిమిత్తము 6 వ ఏప్రిలుకు వాయిదా వేయుచున్నామనియు చెప్పిరి.

ముద్దాయిలు అప్పటికి సుమారు రెండు మాసములనుండి రిమాండులో నున్నారనియు సబుజైలులోనుండుట చాల కష్టమనియు ముద్దాయిల పక్షమున చెప్పబడెను.

కలగ సత్యనారాయణగారు అరెస్టగుట

ఈ నెల 24వ తేదీని రాజమండ్రి కాపురస్థులగు కలగ సత్యనారాయణగారిని తూర్పుగోదావరి జిల్లా మేజిస్ట్రీటుగారి వారంటుమీద ఇండియన్ పీనలుకోడ్డు సెక్షను 124 ఎ సెక్షను ప్రకారము రాజమండ్రి పోలీసువారు అరెస్టుచేసిరి. వీరిదివరలో వ్రాసి ప్రచురించిన స్వరాజ్య సందేశము నే గ్రంథములో రాజద్రోహ పూరితమగు ఘట్టములున్నవనిజిల్లామేజిస్ట్రీటుగారికోర్టులో ఏప్రిలు 11వ తేదీని కేసువిచారణ జరుగునని తెలియుచున్నది

రాజుపాలెం త్రుటియయువకులకు శిక్ష

రామనాథ్‌జిల్లాలోని రాజుపాలెంనుండి ఆంధ్రదేశమునకువచ్చిన గొట్టుముక్కల పట్టాభిరామరాజు, నంబూరి సుబ్బరాజుఅను నిరువురుయువకులు (18, 16 సం॥ ల వయస్సు గలవారు) ఈ పట్టణములో 4-2-1932 సం॥ తేదీని అరెస్టుఅయిరి. అంతకుముందు వారు రాజుపాలెంలో నిషిద్ధమగు 'స్వతంత్రపంగు' అనుపత్రికప్రతులు పంచిపెట్టిరనియు, విశాఖపట్టణముజిల్లా యలమంచిలిగ్రామములోను తూర్పుగోదావరిజిల్లా తునిగ్రామములోను విదేశవస్త్ర అంగళ్లవద్ద పికెటింగు చేసిరనిన్ని, 4-2-1932 తేదీని రాజమండ్రిబజారులో పికెటింగు చేయుచున్నారనిన్ని రాజుపాలెం పోలీసు సబు యిన్‌స్పెక్టరున్ను, యలమంచిలి, తుని రాజమండ్రి సబు యిన్‌స్పెక్టరులన్ను ఈనెల 21 వ తేదీని రాజమండ్రి జాయంటు మేజిస్ట్రేటు కోర్టులో ఈ యువకులపైన క్రిమినలు ప్రొసీజరు కోడ్డుయొక్క 109 వ సెక్షను ప్రకారము తెచ్చిన సెక్యూరిటీ కేసులో సాక్ష్యము ఇచ్చిరి.

ఈ యువకులు తమకు ఆహారమక్కన్నను, విద్యాభ్యసనము కన్నను దేశసేవయే ప్రధానమని నేటుమెట్లు చెప్పిరి. వీరిని ఇద్దరని చెరి 2 సంవత్సరములు బోర్స్టల్ స్కూలుకు పంపుమని జాయంటు మేజిస్ట్రేటుగారు తమ తీర్పు చెప్పిరి.

గోదావరిపుష్కరము బాలభటసంఘము

ఈనెల 18 వ తేదీని పురమందిరమందు జరిగిన పురజనసభలో రావుసాహెబు అవసరాల రామారావుగారు అధ్యక్షతన వహించిరి. గోదావరి పుష్కర బాలభటసంఘమును పేరుతో ఒక సంఘము బాలభటులను చేర్చి పుష్కరమహోత్సవ సమయమున వారిచే యాత్రాజనమునకు సేవచేయుటకు ఏర్పరుపబడెను.

రావుసాహెబు అవసరాల రామారావుగారు అధ్యక్షులుగాను, డాక్టరు గురుమూర్తి, వి. వి. ఎస్. ప్రకాశరావుగార్లు కార్యదర్శులు గాను ఇంకను పలువురు పెద్దమనుష్యులు సభ్యులుగాను చేర్చుకోబడిరి.

అర్తమూరు స్వదేశీ సంఘము పోలీసు విచారణ

ఈ నెల 20 వ తేదీని రామచంద్రపురం తాలూకా అర్తమూరులో జైయిండియను లీగు స్థాపనసందర్భములో జరిగిన దని ప్రచురణ జరిగిన విపరీతములను గురించి ఈ నెల 24 వ తేదీని పోలీసు జిల్లా సూపరింటెండెంటు గారున్ను డిప్యూటీ సూపరింటెండెంటు గారున్ను అర్తమూరు వెళ్లి పులుగు ర్తజనార్దనరావుగారిని యితరగ్రామస్థులను దర్యాప్తు చేసిరి. రాజమండ్రి వచ్చి డాక్టరు ఆచంట పరబ్రహ్మముగారిని గూడ విచారించి పరబ్రహ్మముగారు జనార్దనరావుగారిని పరీక్షించి యొసంగిన సర్టిఫికెట్టు నకలు పుచ్చుకొన్నారు.

బెజవాడ

(ప్రత్యేక విలేఖరి)

జాతీయపతాకము తీసుకొనుట

బెజవాడ మార్చి 27:—

ఈరోజున పచ్చిను కృష్ణాజిల్లా మాడవ డిస్ట్రేటరుగారగు వేదాంతం శేంభుశాస్త్రులుగారు వుదయం 6 గంటలకు విదేశవస్త్ర దుకాణముల బజారులో పాత పోలీసుస్టేషను చవకలోవున్న యాక్ట్రిసిటి స్తంభమునకు జాతీయపతాకము కట్టి దానికి కొబ్బరికాయకొట్టి హారతియిచ్చి దానిక్రింద తంగి నడుకుకుంటూ కూరుచుని యుండగా సుమారు 8 గంటలవేళ ఒక పోలీసు కానిస్టేబిలువచ్చి వూడతీసుకోగా యిది వూడతీయుటకు అర్హతగా చూపించితే నేగాని వీలు లేదని చెప్పగా తిరిగివెళ్లి మరి యిద్దరు కానిస్టేబిల్సును తీసుకువచ్చి యిద్దరు వీరిని పట్టుకొని ఒకరు వూడతీసి జండా తీసుకొని వీరి నికూడా కొంతదూరము వెంటబెట్టుని వెళ్లవదలివేశి బండాపాత్రము తీసుకుపోయిరి.

పికెటింగు: అరెస్టు

బెజవాడలో పికెటింగు యీనెల 1 వ తేదీ నుంచి జరుగుచున్నది. ఇంతవరకు వచ్చిన వాలంటీర్లను లాఠీచార్జి చేయుచుండిరి. సుమారు 100 పర్యాయం నిన్నటిరోజు సాయంత్రం 4 గంటలకు విదేశవస్త్ర దుకాణములవద్ద పికెటింగు చేయుటకుగాను సి. పి. సోమయాజులుగారు సుంకపీరభద్రరావుగార్లు పికెటింగు చేయుచుండగా పోలీసువారు వచ్చి అరెస్టుచేసి రాత్రి యెనిమిదిగంటలవరకు స్టేషనులోనే యుంచి వదలివేసిరి.

జాతీయపతాకం

కొండమీద కనకదుర్గనుడికిపైన వున్న ఆర్జను నునిగుడివద్దవున్న టెలిగ్రాము స్తంభమునకు ఎవరో జాతీయపతాకమును కట్టిరి. అది నిన్నటిరోజున అటులనే యుండెను. ఈరోజు వుదయం పోలీసువారు వెళ్లి అది వూడదీసి పట్టుకువచ్చిరి.

నిన్నటి అరెస్టు

సాయంత్రం 4 గంటలకు తుమ్మల వేంకటసుబ్బయ్య మామిళ్లపల్లి సూర్యప్రకాశరావుగార్లు విదేశవస్త్ర దుకాణములవద్ద పికెటింగు చేయుచుండగా పోలీసువారు అరెస్టుచేసి తాను స్టేషనులో వుంచి రాత్రి వదలివేసిరి.

భీమునిపట్నం

ఆత్మకూరి గోవిందాచార్యులుగారి రాక

ఏలూరు పురవాసులు శ్రీయుత ఆత్మకూరి గోవిందాచారిగారు యీ మధ్యఅధికారవర్గపు ఆడావిదులకులోనై నెల్లూరు చెరసాలలో కొంతకాలము గడపి అనారోగ్యతకులోనై జయిలు ద్వారములనుండి బయటపడి యీ గ్రామమునకు 17-3-32 న వచ్చియుండిరి. వారి ప్రస్తుతావస్థ వారిని జూచిన ప్రతివ్యక్తికి వారి అనారోగ్యత స్థితి వారు చెప్పకయే చెప్పుచున్నది. ఆరోగ్యభాగ్యార్థమై యీసముద్రతీరపుపట్టణమున కొంతకాలము విశ్రాంతిని పొందుదురు. పరమేశ్వరుడు వారికి ఆయురారోగ్యములు ప్రసాదించునుగాక.

ఒకవిలేఖరి.

నెల్లూరు

(స్వకీయవిలేఖరి)

కళాశాలలో చోరి

నెల్లూరు, మార్చి 27:—

నెల్లూరు వెంకటగిరిరాజాగారి కళాశాలలో ఆఫీసురూములోకి ఎవరోదుర్మార్గులు ప్రవేశించి అందులోని కొన్నిముఖ్యమైన కాగితములు కొనిపోయినట్లు పోలీసువారికి రిపోర్టుచేసినారని తెలియుచున్నది.

భీమవరం

(స్వకీయవిలేఖరి)

మ.రా.రా. శ్రీ కొటికలపూడి సూర్యప్రకాశరావుగారు (నేటివర్తు వాస్తవ్యులు ఏలూరు తాలూకా) వీరావాసరం కాపురస్థులు, పెద్దాడ రామచంద్రరావు (విస్సాకోడేరు కాపురస్తులు) ఒబిలిశెట్టి వెంకటనూనిశ్యం, పొత్తూరి సోమరాజుగారు (కాళ్లకూరుకాపురస్తులు) 24-3-32 తేదీని జాతీయగీతములు పాడుచు, జాతీయజెండాలతో వీధులవెంట తిరిగిరి. పోలీసువారు అదిమూచి, బెత్తములతో చెదరగొట్టిరి. వీరిని బజారులో బట్టల కొట్లయొద్ద నుండగా చెదరగొట్టిరి.—

ఆ రోజున చేటపర్రు వాస్తవ్యులు కొటికలపూడి సూర్యప్రకాశరావుగారు వీరావాసరం కాపురస్తులు పెద్దాడ రామచంద్రరావుగారు భీమవరం వన్నయ్య అగ్రహారం కాపురస్తులు భూపతిరాజు వెంకట్రాజుగార్లను మోగల్లు పాలకోడేరు గ్రామములలో గోడలమీద కాగితములు అంటించినందులకున్ను అలూరి సత్యనారాయణరాజుగారు వీరవాసరం పోలీసు సబుయిన్‌స్పెక్టరుగారు చేసిన అవమానమును విశదీకరించుచు నిచ్చిన నాజూల్లములు కాగితములు పంచిపెట్టినందులకున్ను అరెస్టుచేసి మోగల్లు గ్రామమునకు భీమవరం పంపిరారు. వారిని పోలీసువారి అధీనమున నుంచుకొనిరారు.

27-3-32 ఈరోజున శ్రీయుతులు కుండేపూడి వెంకటేశ్వరరావుగారు తంగెళ్ల వీరాస్వామిగారు 144 సెక్షను ధిక్కరించి జాతీయజెండాలతో నగరసంకీర్తనలు చేయగా పోలీసువారు సన్నబిలాటీలతో కొట్టిరి. శ్రీయుత కుండేపూడి వెంకటేశ్వరరావుగారికి బలమైనగాయములు తగిలెను.

నెల్లూరు

(స్వకీయవిలేఖరి)

తిరిగి 144 సెక్షను

జాతీయపతాకముపై నిషేధము

నెల్లూరు, మార్చి 27:—

ఈనెల తే 25 ది రాత్రిసుమారు గం 8 టలకు నెల్లూరు సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు శ్రీయుత యం. కృష్ణరావు బి. ఎ. గారిచే నెల్లూరు పురమునందు 144 సెక్షనుక్రింద ఈక్రిందివిధముగా నోటీసు జారీచేయబడినది.

సబ్ డివిజనలు మేజిస్ట్రేటుగారు ఈదిగువ ఉత్తరవును ప్రకటించిరి:- ఈయుగ్య కొన్నాళ్లుగా శాసనోల్లంఘనోద్యమమునందు అభిమానము గల వారు కొందరు కరపత్రములను పంచుట, గోడల మీద బులిటెన్‌లను వ్రాయుట, సభలను ఏర్పాటుచేయుట, విదేశపువస్తువులను, విదేశపురుడ్డలను బహిష్కరింపుడని ప్రజలను పురికొల్పు ఉపన్యాసము చేయుట, మున్నగుకార్యములను చేసినట్లున్న, మరియు జథరుట, సంపులు, ఉత్సవములు హరతాళములు, పికెటింగులు, జాతీయపతాకమని పిలువబడుచుట్టి జెండాలుగాని కాంగ్రెసుకు సంబంధించిన జెండాలనుగాని ఎగురవేయుట, పతాకవందనోత్సవము జరుపుట, గవర్నమెంటువారిచే నిషేధింపబడిన శాసనోల్లంఘనోద్యమమునందు పాల్గొనుటకును, నా అధికారమునకు లోబడిన ప్రదేశములో కాంగ్రెసుసభ్యులకేగాని లేక ఉద్యమ అభిమానులచే గాని జరుపబడుటకును యత్నము లు జరుగుచున్నవని నాకు నెల్లూరు పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు గారివలన తెలియవచ్చినది. ఈ ఊరేగింపులును, ఈ సభలును, హరతాళములును, జాతీయ పతాకమును ఎగురవేయుట, జాతీయ పతాక వందనోత్సవముల జరుపుట మరి యిట్టి యితరకార్యములు ప్రజాశాంతికిని, న్యాయ శాసనాధికారములకును భంగము కలుగజేయు గల వని నా నమ్మకము. పైకారణములవల్ల క్రి. ప్రొ. 144 సెక్షను వర్తింపజేయుటకు తగిన అవకాశ మున్నదనియు, ప్రజాశాంతి భద్రతకొరకు పైజెప్పిన వ్యవహారచర్యలను నిరోధించుట అవసర మనియు నాకు తోచినది.

నెల్లూరు సబు డివిజనల్ మొదటి తరగతి మేజస్ట్రేటు మ॥రా॥ల॥ శ్రీ॥ శ్రీ॥ యం. కృష్ణరావు బి. ఎ. నగు నేను ఈక్రిందిప్రకారము ఉత్తరువు చేయుచున్నాను:— ఈ మార్చినెల 26 తేదలగాయతు రెండు మాసములవరకు నెల్లూరు పురజనులుగాని నెల్లూరునకు ఎటుమాచినను ఏడు మైళ్లలోపు రెట్టి ఊరేగింపులు, ఇతర బాహాటోత్సాహ ప్రదర్శనములను, శాసనోల్లంఘనోద్యమము నుపసరించి జరుపకూడదని ఉత్తరువు చేయుచున్నాను. ఇదియునుగాక శాసనోల్లంఘనోద్యమ ప్రోత్సాహమునకై రెట్టి ప్రకటనాపత్రములను గోడలకు అంటించకూడదు. సభలు హరతాళములు, పికెటింగు, జరుపకూడదని ఉత్తరువుచేయుచున్నాను. ఇదియునుగాక జాతీయపతాకము గాని లేక కాంగ్రెసు బండాలుగాని బహిరంగముగా ప్రజలకు అగుపడునట్లు కనబడకూడదని ఉత్తరువును చేయుచున్నాను.

ఇది చాలా అవసరమగుటచే ఈ ఉత్తరువును ఎదురుపక్ష విచారణ లేకుండా జారీచేయడమైనది.

శ్రీయుతులు వోరుగంటి వెంకటసుబ్బయ్య, బెజవాడ గోపాలరెడ్డి, బొమ్మ శేషురెడ్డి, ముత్తరాజు గోపాలరావు, మిడుతూరు మన్నారుకృష్ణయ్య, కంచం బిందుమాధవరావు, తూములూరు అనంతపద్మనాభయ్య, దువ్వూరు బలరామిరెడ్డి, పట్నం బాలరెడ్డి, కొపోలు సుబ్బరామిరెడ్డి, గడ్డవరపు హనుమారెడ్డి, పూడి సుందరరామిరెడ్డి, బెజవాడ రామిరెడ్డి, చీమకుర్తి సుబ్బయ్య, కొమాండూరు పార్థసారథి అయ్యంగారు, ఎఱ్ఱంరెడ్డి కోదండరామిరెడ్డి శాసా రామారావు యింకను మరికొందరికి నోటీసులు పంపబడినట్లు తెలియుచున్నది.

నెల్లూరులో 144 శెక్షను

డిప్యూటి మేజస్ట్రేటు ఉత్తరువు

నెల్లూరు, మార్చి 26:—

నెల్లూరులో చుట్టుపట్ల 7 మైళ్లలోపునను జాతీయపతాకముల నెత్తుట, సభ, ఊరేగింపులు, హరటాలులు, పికెటింగు మున్నగువాటిని జరుపుట మున్నగు సత్యాగ్రహసంబంధములు పనులను చేయకూడదని డిప్యూటీ మేజిస్ట్రేటు ఉత్తరువు చేసెను. (ఆ. ప్రె.)

బరంపురము మ్యునిసిపలు ఎన్నికలు

డాక్టరు పి. సన్యాసిరావుగారు ఎన్నుకొనబడుట

బరంపురము, మార్చి 27:—

12 వ వార్డు ప్రతినిధి శ్రీయుత ఉన్నవ రామలింగంగారు చెరసాలలో నుండుటచే వారిస్థానమునకు యీనెల 22 వ తేదీని ఎన్నికలు జరిగినవి. శ్రీయుత డాక్టరు పి. సన్యాసిరావుగారు ఎన్నుకొనబడిరి.

సీతానగరము గౌతమీ సత్యాగ్రహ ఆశ్రమము

సామానులను వేలమువేయగా 165 రూపాయలు వచ్చుట

రాజమండ్రి, మార్చి 27:—

ఈనెల 24 వ తేదీ సాయంకాలము 5 గంటలకు రాజమహేంద్రవరమున జాయింటు మేజిస్ట్రేటు కచేరిలో సీతానగరము ఆశ్రమము తాలూకు ఒక రెండెడ్లబండిని రెండుఎడ్లును వేలాము వేయగా 165 రూపాయలు వచ్చినవి.

పురుషోత్తమదాసు టాండనుగారి ఆహారనిరసనదీక్ష

వారణాసి, మార్చి 28:—

గోండా కారాగృహమున ఒక రాజకీయఖైదీ అధికారుల నిరాదరణను అక్షేపించుచు ఆహారనిరసనదీక్ష నవలంబించి రనియు, ఆ ఖైదిపట్ల సానుభూతి చూపుటకై బాబు పురుషోత్తమదాసు టాండనుగారు మార్చి 21 వ తేదినుండి ఆహారము మానివైచి రనియు అలహాబాదు నుండి వార్త వచ్చినది. (ఆ. ప్రె.)

80 సంవత్సరముల వయస్సు గల స్త్రీ పికెటింగు చేయగ అరెస్టుచేయుట

వారణాసి, మార్చి 26:—

80 సంవత్సరములు వయస్సుగల హేమాంగిని దేవిగారు 6 మంది స్త్రీలతో పికెటింగు జరుపుచుండగా పోలీసువారు వచ్చి ఆమెను మిగిత 6 మందిని అరెస్టు చేసిరి. (ఫ్రీ ప్రె.)

గృహలక్ష్మి

సంపుటము ౫. సంచిక ౨.

ఆంధ్ర స్త్రీల సచిత్ర మాసపత్రిక

ఏప్రిలు 1932

స్త్రీల వ్యాసములు

1. స్వాగతము: శ్రీమతి ఓలేటి నిత్యకల్యాణమ్మగారు.
2. శ్రీ॥ శ్రీ॥ చోరగుడి సీతమ్మగారు: శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు.
3. ఆద్దములో: శ్రీమతి పాకల రత్నమాల గారు.
4. పిల్లలనయేలవంత ప్రేమ? శ్రీమతి పి. హేమలతగారు.
5. గోష్పదక్షేత్రలక్ష్మి: శ్రీమతి నీదుల కాత్యాయనీదేవిగారు.
6. హిందూ వితంతువు: శ్రీమతి పరిమి సీతామణిగారు.
7. వసంతోదయము: శ్రీమతి మండపాక సూర్యకాంతమ్మగారు.
8. వస్త్రవృత్తి: శ్రీమతి భువనగిరి లక్ష్మీకాంతమ్మగారు.
9. మాసింహ్యాం పండుగ అడావిడి: శ్రీమతి పాతూరి లక్ష్మమ్మగారు
10. సత్యసంసేవనము: శ్రీమతి కొరప్రోలు వెంకటరంగమ్మగారు.
11. మూఢాంబల పెంపకము: శ్రీమతి నిడజమూరి వెంకటరత్నమ్మగారు

పాకశాల, బాలవిజ్ఞానశాఖ అను శీర్షికల క్రింద అన్నియు స్త్రీల వ్యాసములు.

గృహలక్ష్మి కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 782,
ఎగ్మూరు, మద్రాసు.

మద్రాసు ఏజంటు:—
వై. జానకమ్మగారు,
364, ఎస్ప్లనేడ్, మద్రాసు.

ఋణముల విచారణగూర్చి ఈ
వారు నిర్ణయించిరని, తలంప
లేదు. మొత్తముమీద ఋణ
విచారణ యవసర మను నభిప్రా
ము, హిందూదేశమునందు సామాన్య
వ్యాపించియున్న దనుటకు సంది
ము లేదు.

భటులు: స్వదేశీ

అఖిలభారత సేవాసమితి బాలభటుల
, పండిత హృదయనాథ కుంజ్రూ
ముచ్చటించుచు, ఈయుద్యమము
స్వీయస్వభావ మేర్పడె ననుట
దనీయము, ఆంగ్లబాలభటులు బ్రిటీ
స్తు వుల యుపయోగముగూర్చి
ప్రచారము సలుపుచున్నారో,
వబాలభటులటులనే స్వదేశీప్రచా
కు బూనుట ధర్మ మనియు, నుడి
రవిషయములగూర్చి ఎట్టి భేదాభి
ము లున్నను, అన్నితరగతు ల
, అన్నిపక్షములవారును స్వదేశీ
మునకు బూనుట కనీస ధర్మ
రాజకీయేతరసంఘములుగూడ
ర్య ము నీ సందిగ్ధసమయమున
చుట ధర్మమగును. ఇట్టివైఖరి
ం కొందరకు రుచింపకపోయి
యులు తమ ధర్మమును నెర
స. బాలభటులుగూడ తమ
దేశీప్రచారము ముఖ్యమని
పిసలుపుట, యవసర మగు

నారాష్ట్రసంఘము
ష్ట్ర సంఘమునుండి జపాను
గోవు ననువదంతి నిజ మగు
మును జపాను త్వరలో
తిర దని, వెల్లడి యగు
నానారాష్ట్రసంఘనిర్ణయ
ం శిరసా వహించు
దు. ఈ సంఘమును
న జపానుకు ప్రస్తుతము
సము లేకున్నను, ప్రవం
జపానుకు ప్రతికూల
మాత్రము తేలుచున్నది.
పు ఒడంబడికలోని పదు
ం వర్తింపజేయవలయు
. దీనిని వర్తింపజేయు
నానారాష్ట్ర సంఘము
నని, బెదరించుచున్నా
నుండి విడిపోవుచో,
స్వభావమును బాగుగ
ఆపిన్ముట అంతర్జా
టు లుండునో యూహ
న్నది.

నాయకులు
ంజిగారితో
ంచుట

గపూరు, మార్చి 27:—
సులగు పాకళ ఖండేకరు,
నేటిదినము డాక్టరు
సందర్శించి మాట్లాడిరి.
కుమై వీరు డాక్టరు
మాట్లాడిరనియు, అన్ని
సంయుక్తనియో
వీరు అంగీకరించిరని
(ఫ్రీ ప్రెస్.)

నమున
రిసు

సమింపబడుట
ఢిల్లీ, మార్చి 24:—
న్ను విధానముగురించి
ండుటచే ఈవిషయ
నాధీశులు స్టేటు
యల్. కార్ఫీల్డు
ణ సంఘము సేర్పర
రి. ఈ విచారణ
నిగ్రు లున్నారు.
(అ. ప్రె.)

అయిర్లండు ప్రజాప్రభుత్వము

డివాలెరాగారి యభిప్రాయము

లండను, మార్చి 26:—

"ఇజాకు పూటుగారి కొడుకు డింగ్లీపూటు (పార్లమెంటు సభ్యుడు) గారు డివాలెరాగారితో సంభాషించిరి.

"రాజభక్తి ప్రమాణమును చేయవలసిన నిర్బంధము అయిర్లండు రాజ్యాంగవిధానమునందలి ఒక మచ్చుకలనని కలిగినదిగాని పడంబడికకలన కలుగలేదు. ఆ మచ్చను రద్దుపరచవలెనని ప్రజలు కోరుచున్నారుగాన మేము దానిని రద్దుపరచ దలచితిమి. గత పదియేండ్లనుండియు అయిర్లండులో జరుగుచున్న వివాదల కన్నిటికిని యీ ప్రమాణమే ముఖ్యకారణమై యున్నది. అట్టిచో దానిని రద్దుపరచుటకు నిర్బంధమును కలిగించిన చో అది మాకు దుస్సహమే యగును. ఎల్లశాలమును నూలో మేమిటుల కలహించుచునే యుండవలెనని విధించుటకు యితరదేశములవారి కెవరికైననుగూడ నెట్టిహక్కును లేదు.

అయిర్లండు చట్టములవలన తప్ప మరి దేనివలనను లాండు రివిన్యూలను చెల్లింపవలెనని నిర్బంధము మాకు లేదు. కావున ఆ చట్టమును మేము రద్దుపరుప గోరెదము. ఇదివరకు అంగీకరింపబడిన బాధ్యతల నిపుడు దొరతనమువారురద్దుపరచదలచుకొనలేదు. అట్టి బాధ్యతలు లేనివాటినిటుపైని గూడ చెల్లించుటకు మే మంగీకరింపము." అని డివాలెరాగారు తెలిపిరని నేడు ఉదయమున న్యూసు క్రానికలు పత్రికలో ప్రకటింపబడెను. (టీమ్.)

అయిర్లండులో గొప్ప రిపబ్లికను ఊరేగింపు జరుగుట

డబ్లినులో శాంతముగా ఊరేగింపు జరుగుట

లండను, మార్చి 27:—

నేడు డబ్లినులో వేలకొలది యువకులు రిపబ్లికను ఊరేగింపును జరిపిరి. "98 మాట్లాడుట కెవరు భయపడెదరు ?" అను విప్లవగీతమును వ్రాయించుచు బ్యాండుమేళములవారు ముందు నడుచుచుండిరి. పురుషు లెవరు సైనిక దుస్తులను ధరింపలేదు. గాని స్త్రీల రిపబ్లికను ఆర్మీవారును భయన్నా బాలబాలికా దళమువారును మాత్రము యూనిఫారములను ధరించిరి. ఎవ్వరును ఆయుధములను ధరించియుండలేదు. లక్షలకొలది ప్రజల ఊరేగింపును చూడవచ్చిరి. ప్రభుత్వకర్గమువారును జాతీయసైన్యమువారునుగూడ ఊరేగింపులో పాల్గొనలేదు.

రటులెడ్జిగారి ప్రకటన

అయిర్లండు వ్యవసాయమంత్రి రటులెడ్జిగారు బల్లినాలో సుపన్యసించుచు లాండు ఆన్యూయిటీలని య్యదలచుకొనలేదని మరల స్పష్టపరచెను. ప్రజలలో కొందరు మొదటినుండియును ఆంగ్లేయులపక్షమువచేరి దేశమునకు ద్రోహమొనరించుచునేయున్నారు. కాన ప్రజలెవ్వరును అట్టివారి మార్గము ననుసరింపగూడదు. ప్రభుత్వమునకు బాసటయై నిలువవలెను. యుద్ధము జరుగుననువార్తల నెవ్వరును నమ్మగూడదు.

"అందరికిని సమానహక్కు లుండవలెను. ఎవ్వరికిని ప్రత్యేకహక్కు లుండగూడదు.

ఆను క్రైస్తవసిద్ధాంతమునే డివాలేరా ప్రభుత్వమువా రనుసరింపదలచిరి" అని రటులెడ్జిగారు తెలిపిరి.

రిపబ్లికను ఆర్మీవారిపట్లభీతి

ఈస్టరు ఊరేగింపు శాంతముగానే జరిగినది; గాని త్వరలోనే స్ప్రీట్లు సైన్యమునకును రిపబ్లికను సైన్యమునకును సంఘర్షణము కలుగకతప్పదని డబ్లినులో చాలమంది తలచుచున్నారు. రిపబ్లికను ఆర్మీవారు దేశమునందు చాలచోట్ల రహస్యముగా ఆయుధములను నిలువచేసిదరమనివిషయ మందరికిని తెలిసియేయున్నది. "అయిర్లండు ఒడంబడిక పూర్తిగా రద్దుచేయబడువరకును రిపబ్లికను ఆర్మీవారు సంసిద్ధముగానేయుందురు" అని నేడు రిపబ్లికను ఆర్మీవారు డివాలేరా దొరతనమువారికి తెలియజేసిరి. ప్రమాణమును ఆన్యూయిటిలను రద్దుపరచినచో రిపబ్లికను ఆర్మీ రద్దుచేయబడునని డివాలెరాగారు తలచుచున్నారు. గాని అదివిఫలమగుననియే దీనివలన తెలియుచున్నది.

నేడు 5000మంది రిపబ్లికను ఆర్మీవారు డబ్లినులో బహిరంగముగా ఊరేగింపును సైనిక ప్రదర్శనమును జరిపిరి. ఆ ప్రదర్శనములో రిపబ్లికను ఆర్మీకాన్సిలు వారి ప్రకటనము చదువబడెను. "1916లో చేయబడిన ప్రకటనను రిపబ్లికను ఆర్మీవారు రద్దపరచలేదు. అయిర్లండులో శాంతిని నెలకొల్పుట కొరకు పోరాడుటకు సరియైన అధికారము రిపబ్లికను ఆర్మీకిమాత్రమే కలదు" అని ఆప్రదర్శనమునందు చదువబడెను. (రాయిటరు)

"రౌండుటేబిలు సలహా సంఘములలో పాల్గొనుట నిష్ప్రయోజనము"

భారతవాణిజ్య మహామండలివారి తీర్మానములు

పద్ధతులు మారినగాని రౌండుటేబిలు విచారణ ఫలవంతము కాదు

బంగారము ఎగుమతి నిషేధింపవలె నని సభవారు కోరుట

"ఆంగ్లభారత ఆర్థికబాధ్యతల విచారణ పూర్తిగా జరుగవలెను"

వాణిజ్య సంఘముల సమితివారు (ఫెడరేషను ఆఫ్ ఛేంబర్సు ఆఫ్ కామెర్సు) ఈక్రింది తీర్మానము గావించిరి

గత రౌండుటేబిలు సభలో భారత వాణిజ్య సంఘ ప్రతినిధులు పొందిన యనుభవమును బట్టి చూచినచో 1. ఆపద్ధతిని ప్రభుత్వమువారు మనః పూర్వకముగా మార్చుకొనుటకు యిచ్ఛగించినగాని, భారతదేశముయొక్క అభివృద్ధిని కోరు రాజకీయ పార్టీలతో ఆర్థిక స్వాతంత్ర్యము రక్షణలు, మినహాయింపులు, వాణిజ్య హక్కుల విషయము చర్చించి, ఒడంబడిక చేసికొనుటకు యిష్టము చూపినగాని, రౌండుటేబిలు సలహా సంఘములలో వాణిజ్యసంఘసభ్యులు పాల్గొనుట నిష్ప్రయోజనమని ఈసభవారు తీర్మానించుచున్నారు. 2. ఇందుకొరకై రౌండుటేబిలు సభయొక్క సలహా సంఘము ఆర్థిక విషయములను గురించియు, వాణిజ్య హక్కులను గురించియు ఆర్థికసంబంధమైన మినహాయింపులను గురించియు సంపూర్ణమైనట్టియు స్వతంత్రమైనట్టియు విచారణ చేయుదగును.

ఈవిషయములను ప్రవీణులసంఘ విచారణకును, నిర్ణయమునకును పంపవలెను. ఈసంఘంలో బ్రిటిషువారును, భారతీయులును చెరి సమానముగా నుండదగుదురు. భారతీయులుమాత్రము ఈవాణిజ్య మహామండలివారి విశ్వాసమునకు పాత్రులైనవారుగా నుండవలెను.

బంగారపు ఎగుమతి నిషేధింపవలెను

భారతదేశమునుండి బంగారము ఎగుమతి కాకుండ ప్రభుత్వమువారు తక్షణము చూడవలెననియు, ఉత్తరోత్తరదేశములో రిసర్వు బ్యాంకును స్థాపించు నుద్దేశ్యముతో ప్రజలనొమ్ము బంగారమునంతయు ప్రభుత్వమువారు బజారుధరలకు కొనవలెననియు సభవారు కోరుచు తీర్మానించిరి.

ఈతీర్మానము నలినీరంజనసర్కారుగారు ప్రతిపాదించిరి. చున్నిలాల్ బి. మెహతాగారు సమర్థించిరి.

భారత-ఆంగ్ల ఆర్థికసంబంధములు

ఆంగ్లదేశమునకును భారతదేశమునకును పరస్పరము గల ఆర్థిక బాధ్యతలను సమగ్రముగా విచారింపవలెనని మండలివారు ఒక తీర్మానమును గావించిరి.

వైమానిక దళాభివృద్ధి

వైమానిక దళముల యభివృద్ధికై చేయు ప్రయత్నములలో నూటికి 75 వంతు భాగ ముండవలెనని సభవారు పలహా నిచ్చిరి. ఈ ప్రయత్నము నందు హెచ్చుగా భారతీయులద్రవ్యము వినియోగింపవలె ననియు, హెచ్చుగా భారతీయులను డైరెక్టరు లుండవలె ననియు సభవారు తీర్మానించిరి.

పోర్టు ట్రస్టులు

భారతీయులకు లాభకరమగు విధమున పోర్టు ట్రస్టుల నిబంధనలను మార్చవలెనని సభవారు తీర్మానించిరి.

ఆఖరురోజు సమావేశము

భారత వాణిజ్య మహా మండలివారు నేడు సమావేశమై రౌండుటేబిలు సభయొక్క సలహా సంఘములలో పాల్గొను విషయమై రహస్యముగా చర్చించిరి.

రాబోవు సంవత్సరమునకు కార్యనిర్వాహక సంఘ మేర్పరుపబడెను. ఈసంఘమునకు వాల్‌చందు హీరాచందుగారు అధ్యక్షుడు. సర్ పురుషోత్తమదాసుగారు, బిర్లా, మణ్ముఖంచెట్టి, బి. దాసు, హెచ్. ఆర్. సర్కార్, లాలా శ్రీరామ్ గార్లు మున్నగు 12 గురు సభ్యులు.

రూపాయిని పౌనుతో ముడిపెట్టుట

ఈ క్రింది కారణములకుగాను రూపాయిని పౌనుకు ముడిపెట్టుట అనర్థదాయక మని సభవారు తీర్మానించిరి.

1. పౌనుయొక్క స్థితి, దాని నియమము భారత ప్రభుత్వమువారి యధికారముక్రింద నుండరాదు.

2. బంగారమునకును పౌనుకును గల సంబంధము ఆంగ్లదేశముయొక్క ఆర్థిక స్థితిగతులమీద నాధారపడియుండును. ఇయ్యది భారతదేశముయొక్క ఆర్థిక స్థితిగతులకు హానికరముగా పరిణమింపవచ్చును.

3. పౌను ధర చాలచంచలముగా నున్నందున రూపాయను పౌనుతో ముడిపెట్టుట రూపాయ ధరను స్థిరమైనదిగా చేయుటకు తోడ్పడజాలదు.

భారతదేశక్షేమమే ఉద్దేశముగా నుండవలెను

మహామండలివారి పలహా ప్రభుత్వమువారిచే నిరాకరింపబడెనని సర్ పురుషోత్తమదాసుగారు చెప్పిరి. మహామండలివారు ప్రభుత్వమునకు సహాయము చేయవలెనని ఆర్థికసభ్యుడు కోరినప్పుడు ప్రభుత్వమువా రవలంబింపదలచినపద్ధతి భారతదేశమునకు పూర్తిగా క్షేమదాయక మని బుజువైనతప్ప భారతప్రజలును, ముఖ్యముగా వర్తకసంఘములవారును ఆ పద్ధతియందు విశ్వాసముకలిగి యుండజాలరని ఆర్థికసభ్యుడు మరచుచున్నాడని పురుషోత్తమదాసుగారు రనిరి. రాజకీయములను గూర్చి ఆదివరకు కార్యనిర్వాహకసంఘమువారు చేసిన తీర్మానమును సభవారు భాయపరచవలెనని అధ్యక్షుడు కోరగా తీవ్రచర్చ జరిగినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

అంతర్జాతీయ వాణిజ్యసంఘము

భారతశాఖసభ అధ్యక్షుకోపన్యాసము

ఢిల్లీ, మార్చి 26:—

అంతర్జాతీయ వాణిజ్యసంఘముయొక్క భారత శాఖవారిసభ వాల్‌చందు హీరాచందుగారి యధ్యక్షతను జరిగెను. అధ్యక్షుకోపన్యాసమునందు అంతర్జాతీయసభవారు ప్రభుత్వఖర్చులను తగ్గించుటనుగూర్చియు, పన్నులను తగ్గించుటనుగూర్చియు చేసిన ముఖ్యతీర్మానములవిషయమై చెప్పి ఈ తీర్మానములు భారత ప్రభుత్వమువారిని కార్యాచరణకు పురికొల్పగాకయని లాల్‌చందు హీరాచందుగారు కోరిరి.

కంట్రాక్టుల సంబంధమైన బాధ్యతలను అంతర్జాతీయ సభవారి పంచాయితీకి పంపుటనుగూర్చి చెప్పుచు యిట్టివిషయములలోగల కష్టములను అంతర్జాతీయ సభవారు తొలగింతురుగాక యని ఆయన కోరెను.

అంతర్జాతీయ సంఘమువారు నియమించిన కార్యసంఘనివేదిక విషయమును, స్థిరత్వము సేర్పరుచుటకు చీనావారి వాంఛగూర్చియు అధ్యక్షుడు చెప్పెను.

అంతర్జాతీయ సంఘమునకు ఒక భారతీయుడు ఉపాధ్యక్షు డుండుటవలన భారతశాఖకును అంతర్జాతీయశాఖకును సంబంధము హెచ్చునని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

సిక్కు విశ్వవిద్యాలయము గావలెను

సిక్కు విద్యావిషయిక మహాసభలో తీర్మానము

లాహోరు, మార్చి 26:—

రాయిబహదూరు సర్దారు బహదూరు సింగారి అధ్యక్షతను సిక్కుల విద్యావిషయిక మహాసభ 22 వ సమావేశము విశ్వవిద్యాలయభవనమున జరిగెను. 4000 మంది జనము సభకు విచ్చేసిరి. సుమారు 500 మంది ప్రతినిధులు వచ్చిరి. ఇందులో 45 గురు స్త్రీలు. పాటియాలా, జిండ్, కపుర్తాలా, నభా, కల్సియా రాజ్యములనుండిగూడ ప్రతినిధులేతెంచిరి. ఇండియా కౌన్సిలు సభ్యుడు సర్దారు శివదేవసింగు ఉబరాయి, సర్దారు సుందర సింగు మజీఠియాగార్లు కూడ సభలో నుండిరి.

అధ్యక్షుడు సిక్కుల విద్యాభివృద్ధినిగూర్చి విశేషముగా నుపన్యసించెను. సిక్కు స్త్రీలు నూటికి యిర్వురుమాత్రమే చదువను వ్రాయను నేర్చియున్నారని చెప్పుటకు వారు వగచిరి. పనికి మాలిన హైస్కూలు చదువుకన్న పారిశ్రామిక పాఠశాలలందు జీవనోపాధికి అనువైన విద్యను సిక్కు లభ్యసింపవలె నని చెప్పిరి. సిక్కుల కొక విశ్వవిద్యాలయ ముండవలె నని వారు హెచ్చరించిరి.

అమృతసరములో నిపుడున్న కలశకళాశాలను విశ్వవిద్యాలయముగా జేయుటకు 20 లక్షల మూలధనమును సమకూర్చవలసినదిగా విరాళము లర్థించుచు పలవురు సిక్కు నాయకు లొక విజ్ఞాపనము ప్రకటించుచున్నారు. ఇది సాక్షాత్ విశ్వవిద్యాలయముగా నుండును. దీనికై ప్రయత్నములు 1920 నుండి కొద్దిగా జరుగుచునే యుండినవి. (అ ప్రె.)

డాక్టరు బెసాంటుగారు

అడయారు, మార్చి 28:—

అడయారునందు జరుగుచున్న దివ్యజ్ఞానసమాజపు మహాసభకు వచ్చిన ప్రతినిధులు డాక్టరు బెసాంటుగారిని ఆదివారము మధ్యాహ్నము చూచిరి. డాక్టరు బెసాంటు బలహీనముగ నుండుటచే మాట్లాడలేదు. ప్రతినిధులు ఆమెకు పుష్పములనిచ్చిరి. (అ. ప్రె.)

(P. P. B.)

కీ. శే. ఎమ్. ఎల్. ముల్లాలీగారు

మదరాసు పోలీసు డిప్యూటీ కమిషనరు నిన్న ఉదయము చనిపోయిరి.

మదరాసు పోలీసు డిప్టీకమీషనరుగారు ముల్లాలీగారు మృతినొందుట

నిన్న ఉదయమున మృతినొందిరి

మదరాసు, మార్చి 28:—

మదరాసు పోలీసు డిప్యూటీ కమీషనరు ఫ్రెడ్రికులయినలు ముల్లాలీగారికి ఆకస్మికముగా పేగులసంబంధమగు వ్యాధి కలిగినందున యీనెల 22 వ తేదీ మంగళవారముగాడు శస్త్రచికిత్స జరిగినది. 26 వ తేదీవరకును తొందర లేదియును కలుగలేదుగాని 26 వ తేదీని ఆకస్మిక ప్రమాద స్థితి కలిగినది. ముల్లాలీగారు నిన్న ఉదయమున మృతినొందిరి. శవమును పోలీసు కమీషనరు ఆఫీసుకు తీసుకొని వచ్చిరి. చాలమంది వచ్చి వారి శవమును చూచి వెళ్లిరి.

కాలము పోలీసు మిలటరీ గౌరవములతో సంజాలను కెథడ్రలులో అంత్యక్రియలు జరుపబడెను. ఇతడు 1927 లో పోలీసుశాఖలో ప్రవేశించెను. అందరియొక్క ఆదరమును బడయగలిగెను. వెనుక రాజప్రతినిధిగా నున్న యిర్విన్ ప్రభువుగారు స్వయముగా ముల్లాలీగారికి కింస్టు పోలీసుమెడలు చిహ్నమునొసగిరి. ఇతనికి భార్య యున్నది. చాలమంది మిత్రులు కలరు.

మదరాసు హోము మెంబరు అధికార కాలపరిమితిని హెచ్చింప గూడదు

లాహోరులో జరిగిన భారత మహమ్మదీయసభలో నొక తీర్మాన మామోదింపబడుట

ఈనెల 22 వ తేదీని లాహోరులో ఆల్ యిండియా ముస్లిం కాన్ఫరెన్సు జరిగినది.

"ఉన్నతోద్యోగుల అధికార కాలపరిమితిని హెచ్చించుట చట్టవిరుద్ధము, ఇది మిక్కిలి ఆక్షేపణీయము. ఇపుడు మదరాసు ప్రభుత్వ సంఘమున హోము మెంబరుగా నున్న మహమ్మదీయ ప్రముఖుని (ఉస్మానుగారు) అధికార కాలపరిమితిని మరల హెచ్చించినచో మహమ్మదీయుల కత్యధికమగు నష్టము కలుగును. దీనివలన మహమ్మదీయులలో యీపదవి కర్హులగువారు మరియొకరు లేరను నభిప్రాయ మేర్పడును) కావున యిప్పుడున్న మహమ్మదీయ ప్రముఖుని స్థానమున మదరాసు ప్రెసిడెన్సీలోని మహమ్మదీయులలో మరియొకరిని నియమింపవలెనని యీ సభవారు తీర్మానించుచున్నారు." యీ తీర్మానము ఆ సభలో నామోదింపబడెనని యీ నెల 28 వ తేదీని లాహోరు నుండి తంతివార్త వచ్చినది. (పయినీరు)

బర్మారైతుల ఋణబాధ నివారణోపాయములు

ప్రభుత్వమొకసంఘమును నియమించుట

రంగూను, మార్చి 20:—

1932 ఫిబ్రవరి 16 వ తేదిని బర్మాశాసన సభలో యూమాంగ్‌గారీక్రిందితీర్మానము నామోదింపజేసియుండిరి.

"రైతుల ఋణములను రాబట్టుకొనుటకుగాను, పాలుకాగులు రైతుల భూములను, పంటను యేలం వేసికొని పోకుండా యెట్టి కట్టుదిట్టములు చేయవచ్చునో పరిశీలించి నిర్ణయించుట కొక ఉపసంఘమును వెంటనే యేర్పరుపవలసినదని ప్రభుత్వమునకు శిఫారసు చేయుచున్నారు."

బర్మా ప్రభుత్వమువారు లేబరు కమీషనరు యఫ్. జి. గ్రంథర్‌గారి అధ్యక్షతను ఒక ఉపసంఘము నిపుడు నియమించినారు. దీనిలో యూబాపే, తారావడివూ, యూమాంగ్‌గీ, యూకీమాక్, సిడ్నీలూనీ, బి. టి. థామాస్, జె. ఆర్. ఆండ్రసు, జయకిం, ముత్తయ్య చెట్టియారుగార్లు సభ్యులు. ఆండ్రసుగారు కార్యదర్శి.

మదరాసులో నిన్న పతాకవందనము జరుగుట

34 మందిని అరెస్టుచేయుట

మదరాసు, మార్చి 28:—

నిన్న ఉదయమున నగరమున సెలవరి పతాకవందనము నిమిత్తము రెండు ఊరేగింపులను చెదరగొట్టి 34 మందిని అరెస్టుచేసిరి. పిదప డిస్ట్రిక్టుకన్నప్పనుగారును, రాజమాణిక్యంగారును మరి 6 గురు వలంటీరులను చూళలో పాత అత్తుతోటి మైదానమున పతాకము నెత్తిరి. చాలమంది ప్రజలచట చేరిరి. కన్నప్పగారు మాటలాడిరి. పిమ్మట వారు అన్ని వీధులవెంట తిరిగిరి. దారిలో గూడ నాయకు లీద్దరును ఉపన్యసించిరి. గాంధిభవనములో దీపస్తంభముమీద జాతీయపతాకము నెత్తిరి. తరువాత పోలీసు పరుగిడివచ్చి వారిని అరెస్టుచేసి వేపేరి పోలీసు స్టేషనుకు తీసికొనిపోయిరి. మైదానమున పతాకము చాలసేపటివరకును ఎగురుచునే యుండెను. దారిలో కొన్నిరాళ్లు ప్రజలపైన పడెను, కాని ఎవరికిని గాయములు తగులలేదు.

డాక్టరు పి. నటరాజనుగారి నాయకత్వము క్రింద 26 వలంటీరులు చూళనుండి ఎలిఫెంటు గేటువంకకు బయలుదేరిరి. ఎలిఫెంటుగేటు పోలీసుస్టేషనుకడ్డ పోలీసువారు వారిని నిరోధించిరి. అంతట వలంటీరులు రోడ్డుమీద కూర్చొనిరి. తరువాత పోలీసువారు చాల కష్టముమీద నటరాజనుగారి చేతిలోనున్న జాతీయపతాకమును తీసికొని వారి నందరిని అరెస్టుచేసి పోలీసు కమీషనరు కార్యాలయమునకు తీసికొనిపోయిరి.

నిన్నసాయంకాలము [illegible] గూడ 17 మంది వాలంటీరులు ఉత్సవముతోగూడ బజారురోడ్డువద్దకుపోవు అరెస్టుచేసిరి. వాలంటీరు కూర్చున్నందున ?

[illegible]
రి
సు [illegible] రిమాండు
సుం [illegible] డెను.
[illegible] దయమున చాకలపేటలో
అరెస్టు [illegible] స్త్రీల నిద్దరిని వలంటీరును
ఆవాడు [illegible] లమే వదలిపేసిరి. 26 వ తేదీ
సాయంకా [illegible] అరెస్టుచేయబడిన 16 మందిని
గూడ విడుదల చేసిరి.

కె. సుబ్బరావు, రామస్వామిగార్లు వేలూరు పంపబడిరి

కాస సుబ్బరావు (స్వరాజ్య సంపాదకులు) ఓ. పి. రామస్వామిగార్లు నేడు మధ్యాహ్నము బెంగుళూరు ఎక్స్‌ప్రెస్సులో వేలూరు సెంట్రలు జైలునకు మార్చబడిరి. వారివెంట ఆర్గురుజమానులు ఒకప్లాన్లెంటు వుండెను. వారిపెట్టెలను వారే మోసుకొని రైలులో వేసుకొనిరి.

శ్రీమాన్ సత్యమూర్తిగారికి అస్వస్థతగా నుండుట

రొట్టెను పాలను పుచ్చుకొనుచుండుట

మదరాసు, మార్చి 28:—

వేలూరు చెరసాలలోనున్న శ్రీమాన్ ఎస్. సత్యమూర్తిగారికి కొంతకాలమునుండి జబ్బుగానున్నది. వీరిపుడు అవుషధసేవ చేయుచున్నారు. రొట్టెను పాలను పుచ్చుకొనుచున్నారు. త్వరలోనే ఆరోగ్యము కలుగగలదు. (ఫ్రీ ప్రె.)

స్టీఫెన్సు హత్యకేసు అరెస్టులు

విడుదల చేయబడిన నిందితులు ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడుట

కలకత్తా, మార్చి 26:—

స్టీఫెన్సు హత్యవిషయమున జోక్యమున్నదను సందేహముపై అరెస్టుచేయబడిన న్యాయవాది కామిని కుమారదత్తుగారు, విద్యార్థులగు అభిలచంద్రనంది, బంకించక్రవర్తిగార్లు మరియువ్వురు పెజిస్సా బాలికాపాఠశాలవిద్యార్థినులు నివమనందిప్రఫుల్ల ముఖిగార్లు, సునీతిచౌదరికన్య సోదరుడగు శశిరుచౌదరిగార్లు నిన్నటి దినము విడుదల చేయబడిరి. కాని కామినికుమారదత్తుగారు తప్ప మిగిలినవారందరు మరల ఆర్డినెన్సుక్రింద అరెస్టు చేయబడిరి. (ఫ్రీ. ప్రెస్.)

[illegible]

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 29-వ తేదీని సాయంత్రము 6-51 గంll

30-వ తేదీని సాయంత్రము 6-51 గంll

మద్రాసు కార్పొరేషను రేడియో సంగీతకార్యక్రమము

రేపు 29 వ తేదీని ఓడీసను కంపెనీవారిచే నొప్పగబడిన ఓడీసను గ్రామాఫోను రికార్డుల సంగీతము

30 వ తేదీని గ్రామాఫోను రికార్డులం-హిందూస్థానీసంగీతము

శ్రీసమర్థసాంప్రదాయ భజనసభ:— పైపభ యాజమాన్యమున గోవిందప్పనాయునివీధి నెం 215 గృహములో రేపుసాయం 6 గం.కుమారి యస్. స్వర్ణసరస్వతిగారి భరతనాట్యప్రదర్శనమును బుధవారము 30వ తేదిని సాయం. 6 గం శ్రీరామతిలకంకన్య గాత్రము, బి. కె. విశ్వనాథ శర్మ (ఫిడేలు) టి. బాలు (మృదంగం) గార్ల సంగీత ప్రదర్శనమును జరుగును.

వితంతుపునర్వివాహము:—విధవా వివాహసాహాయ్యకసంఘము (లాహోరు) మదరాసు శాఖ యాజమాన్యమున గత 24 వ తేదీని సాయం 4 గం. సర్ గంగారాము విధవాభవనమున ఒక వితంతు పునర్వివాహము జరుపబడెను. వధువు పొన్నేరికి చెందిన శ్రీమతి కాంతమ్మయను బ్రాహ్మణస్త్రీ. [illegible] లాహోరునందిలి నీవిలు మిలిట కార్యాలయమున ఉద్యోగము [illegible] కే. ఆచార్యాగారు, పండిత [illegible] దాచారముప్రకారము వివా [illegible]

[illegible]

[illegible]

[

బొంబాయిలో కాంగ్రెసు ప్రకటనలు

ప్రభుత్వశాఖవారి ప్రకటన

బొంబాయి, మార్చి 27:—

"కాంగ్రెసువారు అధికారములేకుండ పంచిపెట్టుచున్న కరపత్రముల సంఖ్యతోపాటు వాటిలో అసత్యములుగూడ చాల అధికమగుచున్నవి. పోలీసువారినిగూర్చి చాల అతిశయోక్తులను వ్రాయుచున్న ఈప్రకటనలను చేయువారు బహిరంగముగా వీటిని తెలుపుటకు వీరికి ధైర్యములేక రహస్యముగా వీటిని ప్రకటించుచున్నారు. ఇదివరకట్టినిందలు మోపబడినపుడు దొరతనమువారు విచారణచేయగా యీ వార్తలన్నియును అసత్యములేయని స్పష్టమైనది. వీరు తమఉద్యమము సత్యమైనదనీ ఆధారపడియున్నదని లోకమునకు చాటుచు యిట్టి అసత్యములను మరుపేరులతో ప్రకటనలు చేయుచుండుట మిక్కిలి శోచనీయము. భారతదేశమునందు మాత్రమేగాక విదేశములలోగూడ నీ రిట్టి అసత్య ప్రకటనలనే చేయుచున్నారు. అనాటి నీ వార్తలను కల్పితకపటము ఖండింపుటకు బ్రిటిషు దొరతనమువారి కవకాశము లేనందున ఇండియా ప్రభుత్వోద్యోగులను గూర్చి విదేశములవారికి చాల దుర్భిళ్లాయ మేర్పడుట సంభవమగుచున్నది. కావున నిట్టి అసత్యములను ఖండించుటలో ప్రజలందరును గూడ ప్రభుత్వమునకు తోడ్పడెదరని దొరతనమువారు నమ్ముచున్నారు. తగిన నిదర్శనములను చూపించి యెవరైన తెలిపినచో దొరతనమువారు చర్య తీసికొందురు. గాని యిట్టి అనామక ప్రకటనలపై దొరతనమువా రెట్టి చర్యలను జరుపరు" అని పబ్లిసిటీ ఆఫీసరు 26 నెంబరుతో 24 వ తేదీని ప్రకటించెను.

బొంబాయిలో 70 మందిని అరెస్టుచేయుట

నేడు సెలవరి జాతీయపతాక వందన సందర్భమున చౌపట్టిలో పోలీసువారు 70 మందిని అరెస్టుచేసిరి. (అ. ప్రె.)

అహమదాబాదులో అరెస్టులు

500 పత్రికలను తీసికొని వెళ్లుచుండగా చంద్ర అను వకనిని పోలీసువారు అరెస్టుచేసిరి. ఇతడు బ్రిజ్జిన్ద్ర రెండు యిండ్లను సోదాచేసిరి. నిజక్రమమైనవేయేమను కనబడలేదు.

రైలుస్టేషనువద్ద పార్సెల్సు తనిఖీ

26 వ తేది రాత్రి అహమ్మదాబాదు రైలుస్టేషనులో పోలీసువారు పార్సెల్సు తనిఖీచేసిరి. సంతా కంపెనీవారు బరోడానుండి పంపిన మూటలలో అచ్చు కాంగ్రెసు కరపత్రములు కనుపడెను. వెంటనే రిజర్వుపోలీసు వారలు బరోడా జిల్లా వీరు బరోడాలో విచారణయగా వారి కచట జరుగుచున్నదేమియును తెలియదు. వారు రేవులాత్రికి మరల అహమ్మదాబాదు వచ్చిరి. సూరతు బ్రోచిరైలుస్టేషనులో బరోడానుండివచ్చిన పార్సెల్సులో పోలీసు కీ బుతిడములు కనబడెనని తెలిసినది. మరుసటి రైలుస్టేషనులో ఒకపార్సెలును రైలు ఉద్యోగులు చరునామాదారు కిచ్చిరనిగూడ నగుచున్నది. ఇన్నియును బరోడానుండియే వచ్చుచుండెనని బరోడాలోనో సమీపమునకో చేరుచున్నారని పోలీసువారు తలచుచున్నారు. (అ. ప్రె)

[illegible] 25 వ డిస్ట్రిక్టు దవేగారికి శిక్షవేయ[illegible] 14 వ డిస్ట్రిక్టుకు యిచ్చివరకే శిక్షవేయ[illegible]

[illegible]మునాలాలు సతీగారి జుల్మానా

[illegible] జమునాలాలు బజాజుగారి భార్యకు [illegible]డిన 1000 రూపాయల జుల్మానాను చేయుటకు పోలీసువారు జమునాలాలు [illegible]రి ఆఫీసులో రెండు సమనుపెట్టెలను [illegible]గొనిరి

[illegible] 17-18 డిస్ట్రిక్టులను పథలో అరెస్టు [illegible]

[illegible] అఖిల చంద్రదత్తుగారిని ఆయన 25 వ తేదీని పెరోలుమీద వదలి నోటీ[illegible]. వీరిని జనవరి 23 వ తేదీని అరెస్టు [illegible]

[illegible]రసాలలో స్థలములేనందున వదలివేయులు

[illegible]జి చెరసాలలో స్థలము లేనందున [illegible] పూర్తికాకముందే చాలమంది స్త్రీలను చేసిరి.

[illegible]జిలో పికెటింగు చేసినందులకు చాల[illegible]ను అరెస్టుచేసి వదలివేసిరి. ఇద్దరి స్త్రీలు 7 రోజులు శిక్షవేయబడెను. (ఫ్రీ. ప్రె)

[illegible]బాదులో పతాకవందనము

[illegible] తేదిని అలహాబాదులో పతాకవందన [illegible]స్థలమునద్ద జరుపుటకు త్రివిధ [illegible]రును ఆమె భర్త మోహనలాలుగారి [illegible]కి వెళ్లిరి. వారి నిద్దరిని మరి యిద్దరిని [illegible] అరెస్టుచేసిరి. కరపత్రములకు చాల [illegible]దాచేసిరి.

[illegible]ప్పూరులో హిందూసభ కార్యదర్శిని అరెస్టుచేయుట

[illegible]లు కాన్పూరులను హిందూసభ కార్యదర్శి [illegible]రఘువంశీయాయుధుగారు కాన్పూరు [illegible]తెరని దొరతనమువా రాజ్ఞాపించిరి. [illegible]జ్ల శేరు. 27 వ తేదిని అతనిని అ[illegible]నువానులో కెక్కించిరి. వానరసేన [illegible]ను వా ను వెంట బయలు దేరిరి. వారిలో ముగ్గురిని అరెస్టుచేసి మరల వదలివేసిరి.

ఒక యువకుడు తన చొక్కామీద కాంగ్రెసువిధానమును ముద్రించి కేకలు వేయుచుండగా అతనిని గూడ అరెస్టుచేసిరి. (అ. ప్రె.)

80 ఏండ్ల స్త్రీని అరెస్టుచేయుట

కాశీలో 25 వ తేదీని పికెటింగు చేసినందులకు హేమాంగిని అను 80 ఏండ్ల వృద్ధాంగనను మరి 6 గురు స్త్రీలను అరెస్టుచేసిరి. (ఫ్రీ ప్రె.)

బొంబాయి అరెస్టుల వివరములు

102 మందిని అరెస్టుచేయుట

బొంబాయి, మార్చి 27:—

నేడు ఉదయమున చౌపట్టీలో పతాక వందనము జరిగినది. సత్యాగ్రహ సంఘమువారిని ముగ్గురిని మరి 99 మందిని పోలీసువారు వెంటనే అరెస్టుచేసిరి. అంతలో ప్రజలలోనుండి కొందరు పతాకమును తీసికొని వచ్చిరి. పోలీసువారు వారినిగూడ అరెస్టుచేసిరి. చాలమంది ప్రజలు చేరిరి. కొందరు చేరుచున్న విల్పను కాలేజీమీద పతాకము నెత్తి, పోలీసువా రచటికి పరుగిడి వారిని తిరిమివేసిరి. (ఫ్రీ ప్రె.)

శ్రీయుత వీరేంద్ర ఎం. ఏ. గారికి నోటీసు

లాహోరునుండి కదలగూడదు

లాహోరు, మార్చి 26:—

డెయిలీ ప్రతాపుపత్రికాధిపతి యగు మహాశయ కృష్ణగారి కుమారుడు వీరేంద్ర ఎం. ఏ. గారు ఫార్మసీ క్లాసియను కాలేజీ విద్యార్థిగా నుండెను. వీరు రెండు నెలలు శిక్ష ననుభవించిరి. నేడు ఉదయమున వీరిని విడుదల చేసిరి. వారమున కొకసారి పోలీసు సూపరింటెండెంటుకు కనబడవలెను. అర్థిసెన్సు నున్నంతకాలము అనుమతి లేకుండ లాహోరునుండి యెచటికిని వెళ్లగూడదు అని ప్రభుత్వప్రధానకార్యదర్శి వీరేంద్రగారికి నోటీసు పంపెను. (అ. ప్రె.)

సరిహద్దు రాష్ట్రములోని స్థితి

మానేరి గ్రామస్థులకు జుల్మానా

పెషావరు, మార్చి 26:—

పెషావరుజిల్లాలో మానేరి గ్రామస్థులు అక్రమసంఘసభకు వెళ్లినందుకు వారికి 700 జుల్మానా వేయబడెను. (అ. ప్రె.)

కల్లికోటలో అరెస్టులు

ఈ నెల 24 వ తేదీని ఆరుగురు వలంటీరులు పికెటింగుచేయగా వారిని అరెస్టుచేసి తరువాత వదలివేసిరి.

కాంగ్రెసు కరపత్రములను ముద్రించుట

ఇండియాలో ఫ్రెంచిరాజ్యమునకు చేరిన మాహీలో మలబారు క్రానికలుప్రెసులో కాంగ్రెసు కరపత్రములను అచ్చువేసి బ్రిటిషు మలబారుకు పంపుచున్నందులకు కలకత్తాపైని మాహీకోర్టులో కేసుచేయబడెను. మాహీ అధికారులు నిషేధించిన కరపత్రమును ముద్రించినందులకుగూడ నితనిపై కేసుచేయబడెను. దీనినిగూర్చి మాహీగారు పుదుచ్చేరి అధికారులకు వ్రాసిరని తెలిసినది.

తిరునల్వేలిలో పికెటింగు

25-వ తేదీ మధ్యాహ్నము తిరునల్వేలిలో కొంతమంది పికెటింగు చేయుగా వారినందరిని అరెస్టుచేసి వదలివేసిరి.

పుదుగ్రామములో ఎస్. వి. గోపాలకృష్ణయ్యరుగారి దినచర్యపుస్తకమును లెక్కల పుస్తకమును మరల నిచ్చివేయునట్లు సబుడివిజనలు మేజస్ట్రేటు ఆజ్ఞాపించెను. (ఫ్రీ ప్రె)

సరిహద్దురాష్ట్రమున ఎన్నికలు

పెషావరు, మార్చి 26:—

సరిహద్దురాష్ట్రమున ఎన్నికలహడావిడి పూర్తిగానున్నది. 28 స్థానములకు 75 మంది పోటీచేయుచున్నారు. ఖాన్ బహాదూరు అబ్దుల్ రహీం ఖాన్‌గారును, సర్దారు రాజాసింగుగారును పోటీలేకనే ఎన్నుకొనబడిరి. సంస్కరణములకు సుముఖులందఱును ఉత్సాహము జూపుచున్నారు. పెషావరులో అబ్దుల్ కాయం ఖాన్‌గారికి పీర్ బక్షీ ఖాన్‌గారికి పోటీ గలదు. మొదటిఆయన బారిష్టరు, రెండవఆయన వకీలు. హిందూ నియోజకవర్గమునకు రాయిసాహెబు మెహర్చందుఖన్నగారును డాక్టరు ఘోషుగారును పోటీచేసెదరు. ఉట్మన్ఖేలు బులక్నామా నియోజకవర్గమున నవాబు సర్ అబ్దుల్ క్వాయము గారికిని ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్‌గారికిని పోటీ గలదు. (అ ప్రె.)

కాశ్మీరమున శాంతిస్థాపనము

అవసరశాసనములను తొలగింపవలెనని రాయబారము

శ్రీనగరు, మార్చి 26 :—

కాశ్మీరము గవర్నరును, బ్రిగేడియరు సదర్లాండు గారును ముజఫరుపూరువకు 23-వ తేదిని వచ్చిరి. వారిపై విమలవాన కురిసెను. హిందువులు, ముసల్మానులు కలిసి వారిని సందర్శించి ఇరు సంఘములవారును ఇకమీదు పరస్పర స్నేహముతో వర్తించెదమని అభయమిచ్చిరి. అవసర శాసనములను తొలగింపవలెనని ప్రార్థించిరి. జమ్మునీజీగు, ఖాడ్‌గా, పతర్కనీజీను లందు వరుసగా మీర్వాయిజు యుసుఫు షా, మీర్వాయిజు అహమ్మదుల్లా, హందానీ మీరక్ షా గార్లు అధ్యక్షత్రింద సభలు జరిపి కాశ్మీరము గవర్నరునందు తమకు సంపూర్ణ విశ్వాసముగలదని ప్రకటించిరి.

కాశ్మీరమునకు పర్యటనార్థము వచ్చువారి కెట్టి ఆభ్యంతరము కలుగబోదనియు, అల్లరులంజరిగిన జమ్మూప్రాంతమునకు కాశ్మీరమునకు చాలా యెడముగలదనియు అసోసియేషను ప్రెస్సువారు తెలియజేయుచున్నారు. (అ. ప్రె.)

కాశ్మీర రాజ్యంప్రచారణాధికారి యిట్లు తెలుపుచున్నాడు:—ప్రజలలో భావమువారినది. తాణామండీలో పోలీసు ఇన్‌స్పెక్టరు జెనరలు లాఠీదారు పోయి కొందఱిని అరెస్టుజేయదలెనని కబురంపగా యెట్టి అభ్యంతరము లేకనే వారు అరెస్టుచేయించుకొనిరి. పూర్వకథమాదిరి కలభాయి జరుగలేదు. ఇదియే మార్పునకు సూచన. అల్లరికి కారణమైన ప్రముఖులను అరెస్టుచేసినందువలన హిందూ సంఘములో విశ్వాసము పురుద్ధరింపబడినది. సైనికులు రాగానే ఇలాకా అంతయు పూర్వమువలె లేచిపోకుండా తమ సంరక్షణార్థమువచ్చిన మిత్రులవలెనని సత్కరించుచున్నారు. (అ. ప్రె.)

అల్లరులలో నష్టపడినవారికి కపూర్థలురు వారి విరాళము

జమ్మూ రాష్ట్రమున అల్లరులవలన కష్టనష్టములకు వాల్పడినవారి సహాయార్థము కపూర్థల మహారాజాగారు 1000 విరాళమును పంపినారని కాశ్మీరరాజ్య ప్రచారణాధికారి తెలుపుచున్నాడు. (అ. ప్రె)

కాశ్మీర మహారాజాగారికి విందు

భారత శాసనసభ్యుల సన్మానము

న్యూఢిల్లీ, మార్చి 26:—

కాశ్మీరమహారాజాగారికి మార్చి 30వ తేదిని భారతశాసనసభ్యులు 100 మంది కౌన్సిలు ఉద్యానవనమున విందు చేసేదరు. (అ. ప్రె.)

తిరువాన్కూరు మహారాజాగారి విందు

తిరువాన్కూరు మహారాజావారు ఈ దినం సాయంత్రము ఉపధౌమున నొక విందుచేసిరి. ఇరు శాసనసభల సభ్యులు పాలుపుచు విచ్చేసిరి. లోథియన్, హేస్టింగ్సు, డేంప్సన్, సర్ రెజినాల్డుగ్లాన్సి, సర్ మారిస్ గవర్, పాట్రిక్, ఫిట్జుగెరల్డుగూడ విందుకు వచ్చిరి. (అ. ప్రె.)

తిరువాన్కూరు రాజ్యమున పారిశ్రామిక ప్రదర్శనము

తిరువేంద్రము, మార్చి 25:—

మావిల్కాయిలో కేరళరాజ్య నాయర్ సమావేశము 28 వ తేదిని జరుగనున్నది. ఆసమయమున తిరువాన్కూరు దివాను అస్టిన్‌గారు వ్యవసాయిక పారిశ్రామిక ప్రదర్శనము నొకదాని నుపక్రమించెదరు. (అ. ప్రె)

భారత సేవాసమితి స్కౌటు బాలురు

హృదయనాథకుంజ్రుగారి హితవు

అలహాబాదు, మార్చి 26:—

అఖిలభారత సేవాసమితి స్కౌటు కుర్రవాండ్ర వార్షిక సమావేశమున ఏతత్సంఘాధ్యక్షుడు హృదయనాథకుంజ్రుగారు మాట్లాడుచు, ఈ సంస్థ రాజకీయములకు దిరుగుండెనను ఆరోపణ సత్యదూరమనియు, స్వదేశీ వస్తు ప్రోత్సాహము ఇంగ్లాండునం కెట్లో అట్లే యీ దేశమునకు స్కౌట్లకు విధియని భావించుటయందు దోషమెంచరాదనియు చెప్పిరి. (అ. ప్రె.)

భావిభారత రాజ్యాంగము హిందువుల హక్కులు

అసెంబ్లీ హిందూసభ్యుల సమావేశము

న్యూఢిల్లీ, మార్చి 26:—

లాహోరులో ముసల్మాను సమావేశము జరిగిపోయినది కదా! అందువలన యేర్పడిన పరిస్థితులలో హిందువుల హక్కులు గతించి పోకుండుటను భారత శాసనసభ సభ్యులు మార్చి 31 వ తేదీని ఢిల్లీలో సమావేశమై కొన్ని నిర్ణయములు గావించెదరు. (అ. ప్రె.)



అద్భుతమైన ఈ నూతన క్రిమిహారి ఉపయోగించినపిమ్మట నేమాత్రమును వాసనను కలిగించదు. అది ఈగలు దోమలు, చేపలు, నల్లులు, మున్నగు క్రిములను మిక్కిలి సాధ్యముగాను శీఘ్రముగాను చంపును.

ఎందువల్ల?

రెట్టింపుబలముకలదిగనుకనే

ప్రతినిధులు : ముల్లర్ అండు ఫిఫ్సు (ఇండియా,) లిమిటెడ్.

8032

దగ్గవద్దు!

పడిసెము లేకదగ్గు ప్రారంభమైనవెంటనే ఛేంబర్‌లేన్‌గారి ఔషధము సేవింపుడు. ఇది గొంతులో కఫమును చేరనీయక గాలిని మార్గరంధ్రములనుండా ధారాళముగా పోనిచ్చి, ఆయాసము, శిలసను, రాకుండ గాపాడును. నిర్భయముగను, నమ్మకముగ నుపయోగింపవచ్చును. మత్తుపదార్థము చేరి యుండవలదు. పసిబిడ్డలు... పెద్దలు విధవలందరు వీనిని వాడుదురు. ఇది మంచిమందు. ఫ్లోరెన్సు టెల్లర్ కంపెనీ, బి. ఎస్. ఎ. ఇంటర్నేషనల్ యు. ఎస్. ఎ. వారు తయారుచేయు.

Chamberlain's COUGH REMEDY

బంగలక్ష్మి సోప్ వర్క్సు

28 పోల్లాక్ వీధి :: కలకత్తా.

గొప్పరకపు సబ్బులను తయారుచేయువారు

టాయిలెట్ : అగరు, గ్లిసరిన్, కన్‌కస్, ఫ్రిటి, చందనం, కస్తూరి, గంధరాజ్ వైట్‌రోజ్, గంధకం, టర్కిష్ బాత్, మున్నగునవి.

ఉతుకుటకు : నెం 1 రు. మూడేసి జంటబిళ్లలు గల కార్టన్లు నెం 2 రు. 1 జంట బిళ్ల గల కార్టను.

సోల్ ఏజెంట్లు:—మద్రాసు పట్టణమునకు - చుట్టుపట్ల జిల్లాలకు - యస్. ఆర్ అయ్యర్, 1/120 తంబుచెట్టివీధి, మద్రాసు.

ఉత్తరసర్కారులకు - పి. నరసింగరావు, బి. ఎ. బి. యల్., జనరల్ మర్చంట్లు కాకినాడ.

మరియు నీ క్రిందివారియొద్ద దొరకును - (1) వి. కె. అబ్దుర్ రహిమాన్ అండు కో బందరువీధి, మద్రాసు.

(2) సి. యం. డి. లాలయ్యసాహెబ్ అండు సన్సు, బందరువీధి, మద్రాసు,

(3) ఇండియన్ ఇండస్ట్రియల్సు కంపెనీ లిమిటెడ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

Bangaluxmi Soap Works.

మా ఏజంట్లు అందరివద్దను దొరుకును

ఆంగీరసనామ సంవత్సర సిద్ధాంత పంచాంగము

శ్రీ కుప్పా విశ్వపతి శాస్త్రిగారిచే గుణింపబడినది

ఆంధ్రపత్రికాధిపతిచే ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రింపబడి అమ్మకమునకు సిద్ధముగానున్నది.

దీనివెల 1-కి 0-1-0. 12-కి 0-10-0. 100-కి 5-0-0.

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్రపత్రికా కార్యాలయము, 6, 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

—నూతన సహకార భీమా ప్రణాళిక—

ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

(కో-ఆపరేటివ్ సొసైటీల ఆక్టుక్రింద రిజిష్టరు చేయబడినది)

లైఫ్ ఇన్‌స్యూరెన్సు పాలసీల దరఖాస్తులు రు 100 మొదలు రు 5,000 వరకును, మరియు

ప్రిమియము రేట్లు, మధ్యతరగతివారికిని, బీదవాండ్రకు సహితముపయోగపడునటుల కలవు.

ఈ సంఘము ప్రధానముగా సహకారసంస్థలద్వారా వ్యాపారము నిర్వహించును. మరియు శాలదిమంది గౌరవనీయులను పలుకుబడి గల యేజంట్లుకూడ తీసుకోబడుదురు.

వేమవరపు రామదాసుపంతులు, ప్రెసిడెంటు:

ఇతర డైరెక్టరులు:—

(1) రావుబహదూర్ టి. ఎ. రామలింగమ్‌చెట్టియార్ కోయంబత్తూరు.
(2) రావుసాహేబు. ఎస్. రంగనాథాచారియార్, బెజవాడ.
(3) శ్రీయుత నరసింహదేవర సత్యనారాయణ, తూర్పుగోదావరి.
(4) ,, వి. వెంకటసుబ్బయ్య, మదరాసు.
(5) ,, ఎస్. కె. యజ్ఞనారాయణఅయ్యరు, మదరాసు.
(6) ,, వి. సి. రంగస్వామి, మదరాసు.

పూర్తివివరములకును, ఏజెన్సీపద్ధతులకును, క్రిందివారికి వ్రాయుడు:—

వి. వెంకటచలం, ఎమ్. ఏ., బి. ఎల్., కార్యదర్శి.

తగు జాగ్రత్తగా నుండుటకు మీ బిడ్డకు

కాడ్ లివర్ ఆయిల్ ఎమల్షన్

హైపోఫాస్ పైట్సు చేరినది యొసంగుడు

కాడ్‌లివర్ ఆయిల్ మనుజుని కుంటు బలహీనతలన్నింటిని బోగొట్టులో వన్నెకెక్కియున్నది. పసిబిడ్డలకు గలుగు దుర్బలత్వమును నివారించుటలో పేరెన్నిక గాంచినది. కాడ్‌లివర్ ఆయిల్‌నం దిట్టియద్భుతగుణము లుండుటకు కారణము దీనియందు చేరియుండు అమూల్యములగు నిటమిన్ ఎ, డి బలనే.

బి. సి. పి. డబ్లియు. వారి కాడ్‌లివర్ ఆయిల్ ఎమల్షనందు పైని పేర్కొనబడిన ఎ, డి నిటమినులు గాక, సోడియమ్ హైపోఫాస్ ఫైట్స్, కాల్షియమ్, పొటాసియమ్ మొదలైనవాటియం దుండు వైద్యగుణములే కారణము.

బి. సి. పి. డబ్లియు. వారి కాడ్‌లివర్ ఆయిల్ ఎమల్షన్ త్రాగుటకు యోగ్యముగ నుండి, నులభముగ జీర్ణమగును, ఊపిరితిత్తులవ్యాధులకు, నరముల బలహీనతకు రక్తహీనతకు, పరిణామ జీర్ణశక్తిలేకుండుటకు, బాలురదుర్బలత్వము మొదలైనవ్యాధుల కన్నింటికిని అవశ్యముండి తీరవలయును. బీదబాలురపాలిటి దివ్యౌషధమన దగియున్నది. కాడ్‌లివర్ ఆయిల్‌నందుండు దుర్వాసనయంతయు పోగొట్టబడుటచే బాలురు దీనిని మిక్కిలి ప్రేమించుచున్నారు.

BENGAL CHEMICAL &
PHARMACEUTICAL WORKS Ltd.,
15, COLLEGE SQUARE, CALCUTTA

మీ యొక్క భవిష్యత్ నిర్భయముగ నుండగలదు

NATIONAL INDIAN LIFE INSURANCE CO., LTD.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

38, ఎర్రబాలుచెట్టివీధి, మద్రాసు.

బ్రాంచీఏజంట్లు:— టి. వి. రాఘవయ్య, బెజవాడ. నెం. 1

మేఘదూత

(ఆంధ్రగ్రంథమాల ౧౬-వ కుసుమము)

కర్త: దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు (కళానిధిగ్రంథమాల, నెల్లూరు.)

ఇది కాళిదాసుని మూలమునందలి భావసంపద కోలుపోవని స్వతంత్ర పద్య రచనము. పదముల కూరుపు, నుడికారము సొంపు, జాలీకముల పెంపు, అన్వయసారళ్యము గలిగి, రచనము తెటతెనవలె నూటలూరించును. సహృదయులగు పఠువు రాంధ్రకవిపండితవద్యలచే 'మేలుమేలు' అని మెప్పుగన్నది.

వెల రు. ౦-౧౨-౦

మేనేజరు: ఆంధ్రగ్రంథమాల, నెం. 7, తంబుచెట్టివీధి, జి.టి. మద్రాసు.

గజికి తైలము

వెల డజ్జ 1-కి రు 0-4-0, వి. పి. చార్జీ 0-9-0

గజ్జి, చీడ శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్నపిల్లలకు విశేష బాధను గలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, చీడ, చిలుము, జిల మొదలుగునవి నశించును. తప్పని మనిచేయును. మదరాసు అమృతాంజనం డిపో, బొంబాయి.

బెంగుళూరు

(స్వకీయవిలేఖిని)

ఉద్యోగనియామకము

బెంగుళూరు, మార్చి 26:—

సెలవుమీద బయలుదేరుచున్న డా॥ ఎల్. సి. కోల్‌మెన్‌గారి స్థానమునకు వ్యవసాయ రక్షణశాలలో డిప్యూటీకలెక్టరుగా నున్న శ్రీ హెచ్. డి. కృష్ణయ్యగారిని ప్రభుత్వమువారు నియమించినారు.

ఇదివరకు కమిష్టుగానున్న శ్రీ కె. భీమారావుగారు, వ్యవసాయ రక్షణశాఖాధికారికి అసిస్టెంటుగా నియమింపబడిరి. (శ్రీ భీమారావుగారు ఇటీవల వ్యవసాయశాఖలో ఉన్నతస్థానము నలంకరించుట మదావహము. వ్యవసాయశాఖలో చిన్నపదవినుండి, అత్యున్నత స్థానమున కరుదెంచినవారిలో శ్రీవారొకరు. వ్యవసాయవిద్యగాక వీరి కళానైపుణ్యము శ్లాఘాపాత్రము. పెక్కు నాటకములనువ్రాసి తద్వారా ఆంధ్రనాటకములకు మిక్కిలి తోడ్పడినారు. వీరికి భగవంతుడు ఆయురారోగ్యాది ఐశ్వర్యములనిచ్చుదురు గాక.)

జిల్లాజడ్జీల మార్పు

బెంగుళూరు జిల్లాజడ్జి శ్రీ ఎ. శ్రీనివాస రాఘవాచార్యులవారిని, శివమొగ్గ జిల్లాజడ్జిగా మార్చింపబడెను.

శివమొగ్గాజిల్లాజడ్జి శ్రీ. ఎం. కె. శ్రీనివాసరావుగారిని మైసూరు జిల్లాజడ్జిగా మార్చింపబడెను.

శ్రీ. కె. శంకరనారాయణరావుగారిని, బెంగుళూరు జిల్లాజడ్జిగా నియమించినారు. మైసూర్పులు మే మాసము 14-న లేదినుండి, అములులోకి తేబడును.

హెల్తు అధికారుల మార్పు

మైసూరు సీరమ్ ఇన్స్టిట్యూట్ సూపరింటెండెంటుగానున్న డాక్టరు పి. పార్థసారథిగారు, బెంగుళూరు సిటి హెల్తు ఆఫీసరుగా నియమింపబడిరి.

ఇదివరకు మానగరంలో హెల్తు అధికారిగా నున్న డా॥ రామచంద్రరావుగారు శివమొగ్గ హెల్తు ఆఫీసరుగా నియమింపబడిరి.

శ్రీ రాజాసాహెబు పటేలుగారి కేసు

దున్నపపేశ్వరస్వామి, అవతారమని, ఉపన్యాసములద్వారా దీనదారిద్రత్వము నుపదేశించుచున్న శ్రీ. గురుగారిశిష్యులు, శ్రీ రాజాసాహెబుగారిని నేడు, జిల్లామేజిస్ట్రేట్‌గారి 39వ సెక్షనుక్రింద నల్లఘించినందుకు, బెంగుళూరుసిటి మేజిస్ట్రేటు శ్రీ అబ్దుల్ ఖాదర్‌గారి యెదుట విచారణకు హాజరుచేసిరి. ప్రాసిక్యూషనుతరపున, 8 గురు సాక్ష్యములిచ్చిరి. పిమ్మట మేజిస్ట్రేటుగారు, రాబోవు మాసమునకు వాయిదా వేసిరి. ముద్దాయిని బెయిలుమీద వదలిరి.

మైసూరునీళ్ళ వినియోగశాఖ

ప్రభుత్వమువారి ప్రకటన

ఇదివరలో మైసూరు ప్రజాహితశాఖలో నున్న నీళ్లు వినియోగ డిపార్టుమెంటు పరిపాలనమును, ఇకముందు, క్రొత్తగా నిర్మింపబడిన బాంటరి ఇంజనియరింగ్ బ్యూరోవారి పాలనమునకు, ప్రభుత్వమువారు నేడు ఆజ్ఞాపించిరి. కాని బెంగుళూరు నగరనీళ్లు వినియోగశాఖమాత్రము ప్రభుత్వ ప్రధానయింజనియర్‌గారి పరిపాలనమునకు ప్రత్యేకించినారని వ్రాయుటకు సంతసించుచున్నాను. ఇటీవల ప్రత్యేకపరిపాలనమునకు రాగల మా నగరనీళ్ళు వినియోగశాఖ తృప్తికరముగా జరుగునని నమ్ముచున్నాను. మైసూరుప్రభుత్వమువారు ఇట్టి ఆజ్ఞలవల్ల సంస్థానపునీళ్ళు ప్రశ్నను తృప్తికరముగా యేర్పాటుచేసి, ప్రజలపాత్రమునకు తోడ్పడినారు. డా॥ మిల్‌డాసిస్‌గారి పరిపాలనములో నీళ్ళుసప్లై చక్కబడునని, వ్రాయకతీరదు.

శ్రీ పల్లడంసంజీవరావుగారి వేణుగానము

బెంగుళూరు గానసమాజమువారి యజమాన్యమున నిన్నసాయంత్రము శంకరయ్యహాలులో సుప్రసిద్ధ సంగీతవిద్వాన్, శ్రీ పల్లడం సంజీవరావుగారు అద్భుతమగు వేణువాయించిరి. హాలంతయు సంగీతాభిమానులతో నిండియుండెను. శ్రీ సంజీవరావుగారు సంగీత, సాహిత్య పరిజ్ఞానముగల విద్వాంసులలో అగ్రగణ్యులు. వీరి గానమును, వినియున్న పెక్కు అభిమానులు, శ్రీ వారి విద్యాచాతుర్యమునకు ఆశ్చర్యపోయి భారతభూమిలో, నేడు శ్రీ కృష్ణుడే, శంకరయ్య హాలు కరుదెంచినట్లున్నదని, సంగీతానంతరము, నాకు చెప్పిరి. భారత సంగీత కళలో వీరివలె, సంగీత కళయందు అమూల్య సాధకముచేసి పాండిత్య ప్రతిభలను సంపాదించినవారు లేరని చెప్పవచ్చును. ఇదియే గాక పెక్కు పండితప్రభృతులు గూడ, వీరి అపార పాండిత్యమును మెచ్చి దీంచిరి నా అభిప్రాయములో నేటి గానము నేను యిదివరలో వినియున్న సంగీతము కంటె, మాధుర్యములో మించియున్నదని సమ్మకంచేత వ్రాయుచున్నాను. శ్రీ కుంభకోణం జయరామయ్యగారు ఫిడేలు వాయించిరి. శ్రీ కుంభకోణం కోదండ రామయ్యగారు మృదంగమును కడునిపుణతతో, వాయించి, సంగీత ప్రియుల సన్మానమునకు మిక్కిలి తోడ్పడిరి. మంగళ పత్రముతో సభ పరిసమాప్తమయెను. ఈ సంధర్భమున కార్యదర్శి శ్రీ. బి. కె. సోమేశ్వరయ్యగారు, సల్పిన పని ప్రశంసనీయము.

బెంగుళూరు

(స్వకీయవిలేఖిని)

బెంగుళూరు పోలీసు ఫుట్‌బాల్ పందెములు

ఇస్లామియా జట్టువారు ఓడిపోవుట

బెంగుళూరు, మార్చి 26:—

నిన్న సాయంత్రము పేటకొలది ప్రజలు ప్రత్యేకారణమునకు విచ్చేసిరి. బెంగుళూరు నగరములో సుప్రసిద్ధ ఆటగాండ్రు పోటీలో పాల్గొనుచున్నందున క్రీడాప్రియులు అత్యుత్సాహముతో, తమకు చెందిన జట్టువారికి ప్రోత్సాహ మొసంగుచుండిరి. సరిగా 5-15 గంటలకు పోటీ ప్రారంభమయ్యెను. 20 నిమిషములు గడచిన పిమ్మట "ఇస్లామియా" జట్టువారు "బెంగుళూరు బ్లూ" వారిమీద ప్రథమ గోలు గావించిరి. కాని "బ్లూ" జట్టువారు తమ సహజమగు ధైర్యోత్సాహముతో మొత్తము 3 గోలులు గావించి పోటీని గెలిచిరి.

ఫలితములు

బెంగుళూరు "బ్లూ" జట్టువారు	3
ఇస్లామియా జట్టువారు	1

జోసెఫ్ కళాశాలవారు ఓడిపోవుట

కెండవసిర్ణయములో జోసెఫ్ కళాశాల జట్టువారు మిక్కిలి ఆకర్షణీయముగ పాల్గొని చివరకు ఓడింపబడిరి. 68/68 వ ఫీల్డు బ్యాటరి జట్టువారు మొదటి పగంలోనే గోలుగావించి జయమొందిరి.

ఫలితములు

68/88 వ ఫీల్డు బ్యాటరి	1
జోసెఫ్ కళాశాల	0

కోలార్ గాల్ఫు పందెములు

జంఖానా జట్టువారు విజయమొందిరి

"ఆస్‌బార్న్" కప్ పందెముల సందర్భమున జరిగిన ఆఖరు గాల్ఫు పోటీలో జంఖానా క్లబ్బువారు మైసూరు గాల్ఫుక్లబ్బు వారిని 10 ఆటలలో ఓడించిరి. మైసూరు క్లబ్బువారు ఆకర్షణీయముగ ఆరి ఎదురు జట్టువారిమీద 5 పాయింటులుచేసిరి. కాని చివరలో ఓడిరి. వివరములు యీ క్రింది విధముగా నున్నవి.

ఫోర్ సమ్సు

మైసూరు క్లబ్బువారు.		జంఖానా క్లబ్బువారు.	
సి. బి. టెయిలర్ / డా॥ పిజ్ మారిస్	0	జె. స్టీవన్సు / జె డబ్ల్యు. పేర్ జెవర్	1
టి. బి. లారెన్సు / ఎ. జె. ఏబెట్టు	½	సి. బ్రెవెనా / జె. ఆర్. బ్రౌన్	½
క్రాకర్ / టెయిలి	0	డబ్ల్యు. హెచ్. ఓల్డు / ఎస్. ఎమర్‌సన్	1
డబ్ల్యు. లిండ్లి / రోబిన్	1	ఎం. జె. విలియమ్సు / ఎల్. సి. పెల్‌మియర్సు	0
డబ్ల్యు. హిల్ / ఆర్. నై	1	జె. డబ్ల్యు. మార్గెన్సు / జె. వి. ఎవర్‌ట్టు	0
	2½		2½

సింగిల్సు

సి. బి. టెయిలర్	0	స్టీవెన్సు	1
బి. ఇవర్సు	0	బ్రౌన్	1
ఎ. జె ఏబెట్టు	½	బ్రెవెనా	½
డబ్ల్యు. హిల్	0	మార్గెన్సు	1
ఆర్. నై	0	ఎవరట్టు	1
క్రాకర్	1	విలియమ్సు	0
రోవెన్సు	½	ఎమర్‌సన్సు	½
లిండ్లి	0	ఓల్డు	1
టెయిలి	½	పెల్‌మియర్	½
బెస్టు	0	గేదర్‌హోల్	1
మొత్తము	2½	మొత్తము	7½

నోటీసు

ఇందుమూలముగా తెలియచేయునది యేమనగా.

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా శీతానగరం కాపురస్తులు చిరవూరి వెంకటకృష్ణయ్య అనే తండ్రితోటిన్నీ పెదవీరన్న అనే సోదర్ల నగయిరాలతోటి నాకు యేవిధమయిన సంబంధము లేకుండా సుమారు పదకొండు సంవత్సరముల క్రితం రంగూన్ వగయిరా గ్రామాదులలో వుంటూ వున్నాను. ప్రస్తుతం సదరు శీతానగరం గ్రామము సుమారు నాల్గునెలలు క్రితం వచ్చి నేను ప్రత్యేకించి వ్యాపారము చేసుకుంటూ వున్నాను. నాతండ్రి నా సోదర్లు సంపాదించిన ఆస్తులకుగాని అప్పులకుగాని నాకు నా వ్యాపారమునకు గాని యెవ్విధమయిన సంబంధమున్నూ లేదని యెల్లగడ్డ యిందుమూలముగా తెలియపర్చడమయినది.

ఇట్లు,
చిరవూరి వీర్రాజు,
శీతానగరం.

గంజామాంధ్రోత్కళ సమస్య

శ్రీకండికోట సత్యనారాయణమూర్తిగారు ఎం. ఏ.

పర్లాకిమిడి మార్చి 24:—

డాక్టరు పోచిరాజు వైకుంఠంపంతులుగారి యాజమాన్యముక్రింద 22-3-32 వ తేదీ రాత్రి 9 గంటలకు పర్లాకిమిడి ఆంధ్రరాష్ట్రసమితి శాఖయగు యూంటీయెమ్మల్లమేమను ఎసోసియేషను వారి అత్యవసర కార్యాలోచనసభ సమావేశమయినది. "ఉత్కళ సరిహద్దురిచారణసంఘమువారు పెక్కులు, మందసా, తర్లాజమీందారులను భావి ఉత్కళ రాష్ట్రమునందు కలుపకుండుటకును, జయపురము పర్లాకిమిడి తాలూకాలను కలుపుటకు నిశ్చయించిరనే అస్పష్టమయిన పెదుప్రెస్సువార్తయు పదరు వార్త విశ్వసనీయము కాదనే బరంపురము విలేఖరి సూచనయును ఉత్కళనాయకు లెట్లయినను తర్లాకిమిడి తాలూకాను ఒరిస్సాలో కలిపించుట కొనర్చుచున్న భగీరథప్రయత్నములన్ను పీటిని ఆలోచించిచూడగా ఈసంఘమువారు బరంపురము గంజాం డిస్ట్రిక్టు లీగువారితో సంప్రతించి ఉత్కళ రాష్ట్రసమ్మేళనమువలన ఆంధ్ర జనబాహుళ్యము గల పర్లాకిమిడితాలూకా తెనుగువారికి రానున్న అపారమైన కష్టనష్టముల గురించి ప్రజాసామాన్యమున కంగీకారయోగ్యము విపులముగా నచ్చజెప్పుటయే కాక ఇండియా గవర్నమెంటువారికిన్ని చెన్నపురి స్థానిక ప్రభుత్వమువారికిన్ని ప్రత్యేకముగా నివేదించవలసియుండునని ప్రస్తుతపు దేశకాలపరిస్థితులను గమనించినచో ప్రజాలెజిస్లేటివ్ యాక్టుక్రమము ఆందోళనచేసినను ఇత్యాది ఎమర్జెన్సీ ఆర్డినెన్సులు అమలులో నున్నకాలము కావున సదరు ఆందోళనని నిషేధింపబడిన కాంగ్రెసు ఆందోళనగా గవర్నమెంటు ఉద్యోగస్థులు భావించి ఈ సంఘమువారికి తోడ్పడనీయకుండుట కవకాశము లేర్పడవచ్చును కాబట్టి ఏకద్విపయత్నమై ప్రస్తుతము పర్లాకిమిడి మకాములోనున్న గంజాంజిల్లా మేజిస్ట్రేటువారికి ఈసంఘమువారు వారియుద్దేశ్యములను విస్పష్టముగా విశదీకరించి వారి అనుమతి బడసిన పిదపయే ఈ తాలూకా ఆంధ్రోత్కళ సమస్యా పరిష్కారమునకై సక్రమమైన న్యాయబద్ధముగ ఆందోళన చేయుట సమంజసమని శ్రీ సత్యనారాయణగారు చెప్పిరి. తరువాత శ్రీ రావుసాహెబు గిడుగు వెంకట రామమూర్తి పంతులు బి. ఏ గారిచే ఉపపాదింపబడినట్టియు శ్రీ చింతలపాటి హనుమంతరావు పంతులు బి. ఏ బి. యల్. గారిచలన బలపరచబడినట్టియు ఈ దిగువ తీర్మానమును కార్యాలోచన సభవారు ఏకగ్రీవముగా నామోదించిరి:— ఈ అత్యవసర కార్యాలోచనసభవారు తీర్మానించినదేమనగా న్యాయవాదియు ఈ ఎసోసియేషన్‌కు సక్రెటరియగు శ్రీ కండికోట సత్యనారాయణమూర్తి పంతులు ఎం. ఏ. గారు గంజాంజిల్లా మేజిస్ట్రేటుగారికి పర్లాకిమిడి తాలూకాయున్ను ఆంధ్రజనబాహుళ్యముగల ఇతర గంజాం ప్రాంతమున్ను ఉద్దేశింపబడిన ఉత్కళ రాష్ట్రములతో కలపకూడదని న్యాయ యుక్తమగు సక్రమందోళనము జరుపవలసిన అవశ్యమేర్పడినదనిన్ని సక్రమందోళన సందర్భమున జరుగు సభలు ఆ భారతీయు ప్రభుత్వమువారికిన్ని చెన్నపురి స్థానిక ప్రభుత్వమువారికిన్ని అంపించబడు తీర్మానములు నివేదికలు మొదలగునవి నిషేధింపబడుచు కాంగ్రెసు ఆందోళనతో నెట్టి సంబంధమున్నదని పరిగణింపబడకూడదనిన్ని ముఖస్థముగా యీ రీతిని నివేదించవలెను." సదరు తీర్మానమును దులకు సంబంధించిన చారిత్రిక, సాంఘిక, ఆర్థికవిషయములను యుక్తరీతిని సదరు సెక్రటరీగారు వ్యాఖ్యానపరముగాను లిఖితరూపముగాను 23-3-32 వ తేదీ మధ్యాహ్నము నివేదించిరి. జిల్లా మేజిస్ట్రేటుగారు యోచించి ఆర్డరు నివేదనసరి. సదరు ఆర్డరు జారీకాబడిన పర్లాకిమిడి తాలూకా ఆంధ్రుల ఉపయోగార్థము "ఆంధ్రపత్రిక"లోను ఇతర ఇంగ్లీషుదైనిక కలలోను ప్రకటించబడును.

నోటీసు

కాకినాడ కాపురస్తులు జమీందారు పైండా శ్రీరామకృష్ణయ్యగారు వారి లను శ్రీ పైండా వెంకటనారాయ 1-2 1932 లగాయతు వృత్తి అయినారు. జమీందారు సోదరులతో వ్యవహరించేటుపిమ్మట వారి వారితో ప్రత్యేకముగా రించవలయును. మరిన్ని ఏవక్కడాచేసిన హారం చెందవారిని బైండుచేయుటకు యిందుకు వ్యతిరేకంగా మాకు సంబంధి వ్యవహరించిన యెడల అందులనష్టం అ వారియదే వహించవలసి వుంటుందనడు మూలముగా మా సోదరులతో కలవారందరికి తెలియచేయడమయినది.

కాకినాడ, 22-3-1931 } పైండా శ్రీరామకృష్ణ జమీం

తామర తైలము

ఎటువంటి తామరయైనను, [illegible] యుండినను, నమందుతో మాడ్చు యోగించినంతనే మటుమాయమగును. మంటలు యుండవు. ఉపయోగించు వెంటను పంపెదము. ధర 0 6 0. ప్రత్యేకము.

అమృతాంజనండిపో, బొ

ధనలను మార్పుచేసికొనుటకు ఇంగ్లండులోవలె హక్కు లేదు. విశ్రాంతిస్థలములు గ్రంథాలయములకు మనబోర్డులు శ్రద్ధచే చూపుటలేదు. ఉపసంఘములను వేయుపద్ధతులే లేవు. వేయుటకు చట్టమునందు హక్కున్నది. కాని అట్టివి వేసిన ఎడల అధ్యక్షునియొక్క హక్కు క్షీణించి గౌరవము పలుకుబడి తగ్గిపోవుననియు యింకా ఏమైనావుంటే అధ్యక్షునికున్న కొన్ని తరహాలలోటు పాట్లుచేయుటకు సావకాశముండదేమో అను భయమున్నగుపంకుచితయభిప్రాయము లున్నవి. మెటర్నటీ అండు చైల్డు వెల్ ఫేరుకమిటీవేసి తీరవలెనను నియమము లేదు. ఒబర్సీరును, సర్వీయరును నియమించుకొనిన తాలూకాబోర్డులేఅరుదు. అట్టి స్థితిలో ఇంజనీర్లను ఏలా నియమించుకొనగలవు. మెడికల్ ఆఫీసర్లను, హెల్తు ఇనస్పెక్టర్లను నియమించుకొను హక్కుగలదు. కాని వీరిని నియమించుకొనుటలో సెలవరి వేతనము లిచ్చి నియమించుట కలదు. అటుల గాక ఇంగ్లండులో కలెనో ఏకోద్దియో సెలవరిగా యిచ్చుచు, వారు ప్రయివేటుగా ప్రాక్టీసు చేసుకొనుటకు హక్కుండే ఏర్పాటుచేసిన బాగుంటుంది. తాలూకా బోర్డులవారు ఒకొక్క ఆసుపత్రికి సాలీనా రు॥ 6 వేలను ఖర్చుచేయుచున్నారు. ఈసొమ్ముతో గవర్నమెంటువారు ఏర్పాటు చేసిన రూరల్ డిస్పెన్సరీ పద్ధతినే వినియోగించుట కేర్పాటుచేసిన ఎడల పలు ప్రదేశములలో ద్యులను ఏర్పాటుచేసి గ్రామవాసులకు తోడ్పనవా రగుదురు. సెలవరి వేతనము లిచ్చిన డాక్టరులుకూడ ప్రయివేటు ప్రాక్టిసుచేసి వేరే అదనగా సంపాదించని డాక్టర్లే అరుదు. అట్టి స్థితి త్వరలో తాలూకా బోర్డులవారు యీవిషములో ఇంగ్లండు పద్ధతినే అవలంబించుట చిదైయున్నది.

రూరల్ డిస్ట్రిక్టుకౌన్సిళ్లకు రాబడి ఆజిల్లాని ఇట్లు భూవసతిమీదను ఆదిగాక వేరే త్యేక పన్నులమీదను వచ్చుచుండును. కేంద్ర న్మెంటు వేరే గ్రాంటు యిచ్చుచుండును. మనదేశములో లోకల్ సెల్సులో తాలూకాకు రూపాయకు 0-0-6 లు వచ్చును. గవమెంటువారు విద్యాశాఖ కొక్కదానికే రూపకు 0-0-8 చొ॥న పనులు ఎడ్యుకేషనలు అతాలూకాకు ఎంతవస్తే అంత యుయగవర్నమెంటు వేరే యిచ్చుచుండును. కాస్మ్ అతి స్వల్పము. తాలూకాబోర్డుదికే రాబడిలో రహదారిమీ చెరిసగమువరకు నుండును. మిగతాదానితో ప్రజాసౌకర్యము పనులుచేయుట అతికష్టము. ఈ కొంతకే అధమము రూపాయికు 0-1-0 చొ॥ నా లోకల్ సెస్సునుండి తాలూకాబోర్డుకు ఏర్పాట్లుండులాగున లోకల్ సెస్సును ్యలోనుండి అత్యధికము చేయవలెను. తాలూస్థలవల్ల అంతగా సౌకర్యములు చేకూరుట పీ మన రాష్ట్రములో పీటిని ఎత్తివేసి పంచాయతీలు, జిల్లాబోర్డు చాలునను అంచేయుచున్నారు. అటుల చాల సభలలో మములనుచేసి రాష్ట్రీయ గవర్నమెంటుకు

్లండులో తాలూకాబోర్డు అసిడెంటు స్సు కేసులు తదితర సివిలుకేసులను విచారించు హక్కుగలదు. పోలీసుశాఖనికి అగ్రామము ఏతాలూకాకు అతా సంబంధించినది. అగ్రామపంచాయితీ బోర్డు వారి ఆధీనమందుండి యుటకలదు. మనదేశమున ్కలులేవు. పోలీసుశాఖ ప్రజల వశ గవర్నమెంటువారి నిరంకుశపరిపాలనకు బ్బనియే కాబోలు అధమము మంత్రుల కా చేసియుండలేదు. ఇంగ్లండులోనుండే గాక్కులైనా వారి పరిపాలనలోనున్న నకు వారేల త్వరలో ఇయ్యరాదో న్నది.

డర్డు బ్యాంకు ఆఫ్ ఇండియా,
లిమిటెడ్.
ంకార్పొరేటెడ్ ఇన్ ఇండియా)
ఫీసు:—260, చైనాబజారు రోడ్డు,
మద్రాసు.
ంచి:—విజయనగరం.
చిట్ ఫండు సీరీస్ నెం 8 రు.
ఎస్ యొక్క మొదటిపాట 2-4-1932
గారమునాడు జరుపుటకు వాయిదా
డి. అందుకు దరఖాస్తులు 31-3-32
వరకు అందుకొనబడును.
న్ని వివరములకు, దరఖాస్తు
ం వెంటనే హెడ్ ఆఫీసుకు వ్రా

ంకు కరెంటు, సేవింగ్సు బ్యాంకు,
పాజిట్లను, మిక్కిలి అనుకూలమైన
ద తీసికొనును. అన్నివిధములైన
బ్యాంకింగు వ్యవహారములను

ఏ. వెంకటరత్నం
(1) మేనేజింగ్ డైరెక్టరు.

జయభేరి
ర మెరుగని పూర్వకాలమానందు వి
ఫలించిన దని పేయబడ గొప్పధర
గాటు బడ్డ నందమగు లింకను ఆరు
శేతుహిమాచలము జయభేరి మ్రో
గావపంతకునుమాకరము రు 1 వి
ట్లాగు వుచితం.
దరి ఆయుర్వేద ఫార్మసీ,
స్మలూరు (వయా) పాలకొల్లు,
పశ్చిమగోదావరిజిల్లా.

మానవజీవితము-భగవద్గీత

1

మానవుడీ లోకమందు జన్మించినందులకు యేది శాశ్వతమో, యేది అశాశ్వతమో, తనయొక్క విధ్యుక్తధర్మమేదియో, తన జీవితకాలము నెట్లు గడపవలసినది మున్నగు విషయములు తెలుసుకొనుట చాల అవసరమైన పని. మానవజీవితముయొక్క పరమావధి ముందు మనకు గోచరించినగాని తదితరవిషయములు రుచింపవు. పుట్టిన ప్రతి వస్తువును నశింపక తప్పదు. అనగా మృత్యుముఖమునందు పడక మానదు. మృతి నొందిన పిమ్మట తిరిగి జన్మింపక తప్పదు.

"జాతస్యహి ధ్రువో మృత్యు
ర్ధ్రువంజన్మమృతస్యచ"

ఈ దేహికి బాల్యము, యౌవనము, వృద్ధాప్యము యెటుల మామూలో మృతినొందినపిమ్మట తిరిగి దేహాంతరప్రాప్తి కలుగుట నిశ్చయము.

"దేహినోస్మిన్ యథాదేహే, కౌమారం
యౌవనంజరా, తథాదేహాంతరప్రాప్తి,
ర్ధీరస్తత్రనముహ్యతి." (గీత. 2-13.)

గీతాశాస్త్రప్రకారము జననమరణ చక్రమునందు పడక భగవంతుని పొందుటయే జీవితమునకు పరమావధియైయున్నది. అదియే మోక్షప్రాప్తి. బ్రహ్మలోకాది ఊర్ధ్వలోకములు ప్రాప్తించినను తిరిగి జన్మకలుగును. పుణ్యము క్షీణించినవెంటనే మర్త్యలోకమునకు రాక తప్పదు.

"తేతం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణేపుణ్యేమర్త్యలోకం విశంతి."
(గీత. 9-21.)

"మాముపేత్య పునర్జన్మ, దుఃఖాలయ
మశాశ్వతం, నాప్నువన్తి మహాత్మాన
స్సంసిద్ధిం పరమాంగతా,
అబ్రహ్మభువ నాల్లోకాః పునరావర్తినోర్జున|
మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మనవిద్యతే
గీత 8—15, 16,

ఈ శ్లోకములనుబట్టి స్వర్గప్రాప్తి నికృష్టమైనదని స్పష్టపడుచున్నది.

మరణించిన పిమ్మట జన్మాంతరము కలదని దృఢమైనపిమ్మట ఆజన్మ యీ జన్మలో చేయబడిన సుకృత దుష్కృతములనుబట్టి వుండునని వేరుగ చెప్పనక్కరలేదు. అట్టి పరిస్థితులలో యీ జన్మమున మన జీవితము యెట్లు గడుపవలసినది యెవో తెలుసుకొనుటయను విషయముయొక్క ఆవశ్యకత మరింతయెక్కువ వగుచున్నది. తాత్పర్యకర్మలే లోకమున చేసినచో ఐహికాముష్మిక సుఖములను పొంది జననమరణ చక్రమునందు పడకయుండునో తెలుసుకొనుటయే ఆధ్యాత్మికవిద్య నధ్యయనించుటలోగల ఉద్దేశ్యమైయున్నది. మనుజుడు తనంతట తానే తన్నుద్ధరించుకొనవలయుననియు తాను తన్ను చెడగొట్టుకొన గూడదనియు ప్రతివాడును తనకు తానే బంధువుగాని శత్రువుగాని అగుననియు శ్రీ కృష్ణపరమాత్మ చెప్పియున్నాడు.

"ఉద్ధరేదాత్మనాత్మానంనాత్మానమవసాదయేత్
ఆత్మైవహ్యాత్మనోబంధురాత్మైవరిపురాత్మనః
"బంధురాత్మాత్మ వస్తస్య యేనాత్మై
వాత్మనాజితః అనాత్మవస్తు శత్రుత్వే
వర్తేతాత్మైవ శత్రువత్" (గీత 6—5, 6)

ఇంతేకాక వేలకొలది జనులలో ఒకానొక డీసిద్ధిని సంపాదించుకొనవలయునని ప్రయత్నించుననియు, ప్రయత్నించుచున్న వారిలో సయితము ఒకానొకనికే పరమేశ్వరునియొక్క సత్యమైన జ్ఞానము కల్గుననియు 7 అధ్యాయము 3 వ శ్లోకమునందు జెప్పబడినది.

"మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః"

ఈ విషయములు పరికించగా మనజీవితము లు ధన్యమగుట యెట్లు? మన కర్తవ్య మేమి? అను ప్రశ్న బయలు వెడలుచున్నది. ఈ ప్రశ్నలకు తగు సమాధానము ఆధ్యాత్మశాస్త్రము చెప్పవలసి యున్నది. మనకుగల ఆధ్యాత్మిక గ్రంథములలో శ్రీభగవద్గీత అగ్రస్థానము వహించుచున్నది. ధర్మపదనవిమూఢాత్మకుడైన అర్జునుడు శ్రీ కృష్ణుని శిష్యుడైనకు నిశ్చితమైన శ్రేయమేదో తెలుపగోరగా భగవానుడు గీతోపదేశము చేసెను. గీతోపదేశము ఒక్క అర్జునునికొరకే కాదు. అతని వ్యాజముగా నుంచుకొని సమస్త మానవ కోటికిని ధర్మ సంస్థాపనార్థమై చేయబడినది. గీతాశాస్త్రమునందు మానవుడెట్లు జీవితము గడుపి ధన్యత నొందునో స్పష్టముగ చెప్పబడినది. గీతయొక్క విశేషము చాలాచోట్ల కొనియాడబడినది.

"ఏకం శాస్త్రం దేవకీ పుత్రగీతం"
"సర్వశాస్త్రమయీగీతా"

శ్రీవరాహపురాణమందు యిట్లు చెప్పబడియున్నది.

"ప్రారబ్ధంభుంజ్యమానోపి గీతాభ్యాసరతస్సదా
సముక్తస్సుఖీలోకే కర్మణా నోపలిప్యతే"
"గీతామే పరమావిద్యా బ్రహ్మరూపానసంశయః
అర్థమాత్రాక్షరానిత్య స్వనిర్వాచ్య పదాత్మికా
"బిదానందఘనేకృష్ణే నోక్తాస్వముఖతోర్జునం
వేదత్రయీ పరానందతత్త్వార్థ జ్ఞానమంజసా"

అట్టి ఉత్తమోత్తమమైనట్టిన్ని జీవితమును శాసించునట్టిన్ని గీతాశాస్త్రమును ప్రతిమానవుడును తెలుసుకొనకయుండుట కేవలము విచారకరమైన విషయము. గీతాశాస్త్రప్రచారణకై యిటీవల జరుపబడుచున్న కృషియెంతయు ప్రశంసనీయము. మానవుడెట్లు జీవితము గడుపవలయునను సంగతి గీత యెట్లు స్పష్టపరచినదియు ముందు వ్యాసములలో తెలుపగోరుచున్నాను.

దిట్టకవి రామకృష్ణయ్య.

విల్లీస్ సిక్సు 1½ టన్ ట్రక్కు
ప్రత్యేక లక్షణములు

యూనివర్సల్ జాయింట్లు.	టైర్లు.	బ్యాటరీలు.
	6 00 × 20 6-ప్లై టెలూనులు. ముందువైపు.	(ఇష్టము)
నూతన ఫ్లెక్సిబిల్ రియర్ జాయింట్లు.	32 × 6 ట్రక్కు టైపు రియర్ ఆక్సిల్.	ఎక్సైడ్, బిల్లర్డు లేక యు. యస్. యల్.
లూబ్రికేషన్ నిమిత్తము లేదు.	32 × 6 ట్రక్కు టైపు ముందు, వెనుకకూడ	టింకెన్ బేరింగులు



వెల రూ 2,900 మద్రాసులో రైలుకు జేర

సింప్సన్ అండు కో, లిమిటెడ్, మద్రాసు.
ఉదకమండలము, తిరుచినాపల్లి.
No. 1

CASTOPHENE REGD.
Compound CASTOR OIL CHOCOLATES
A delicious Chocolate Laxative
Pleasant and Effective
Containing Phenolphthalein and Castor Oil.
CASTOPHENE MFG. CO.
DOSE FOR CASTOPHENE
Adults 2 to 3 tablets
Children ½ to 2 tablets according to requirement at bedtime
To be crushed between the teeth

నుఖబేది ఔషధము
ఈ ఔషధమును అవసరము కలిగినపుడు తినినచో యెట్టికష్టమును లేకుండ సుఖముగా విరేచనము లగును. దీనిని తినుటవలన కడుపునొప్పి కలుగదు. మందు తినినచే గాని విరేచనము కాక పోవునట్టి దురభ్యాసము కలుగదు. ఇది పరిశుద్ధమైనది. గుణము నిచ్చునది. నోటికి రుచిగా నుండును. బాలురు వృద్ధులు నందరునుగూడ తినవచ్చును.
క్యాస్టోఫిను ఔషధములు అందరును ఉపయోగించవచ్చును
అన్ని మందుల అంగడులలోను స్టోర్సులలోను దొరకును.
క్యాస్టోఫిను మాన్యుఫ్యాక్చరింగు కంపెనీ (ఇండియా)
పోస్టుబాక్సు నెం 88, కరాచి. మద్రాసుడిపో మెస్సర్సు శివరాం & స్వామి, 144, బ్రాడ్వే, మద్రాస

సాంఘికసముదాయమునందు, కామినియా నూనె నుపయోగించినవా రెవరునుగూడ మంచిది కాదని చెప్పియుండలేదు.
ఒక వస్తువువిషయమై మహాజను లెట్టి యభిప్రాయము గలిగియున్నదియు, ఆవస్తువు వాడుకనుబట్టి యెక్కువగా తెలియగలదు. పూర్ణత్వమునకును, అభిన్నత్వమునకును అనేకసంవత్సరములనుండి పేరుగాంచిన రకమే ఎక్కువ విక్రయ మగును.
తలనూనెలలో కెల్ల
కామినియా నూనె (రిజిస్టర్డు)
శ్రేష్ఠమైనది

భారతదేశ సంప్రదాయముల ననుసరించి తయారుచేయబడిన తలనూనెలకెల్ల కామినియానూనె అగ్రస్థాన మలంకరించినది. ఎందుపల్లననగా, క్రమమైన తలనూనెయం దేమేమి చేర్చబడవలెనో, అట్టి ఆవశ్యకమైన పదార్థము లన్నిటిని చేర్చి కామినియానూనె యెక్కాగ్రతతో తయారుచేయబడినది.
గుణములు:—శిరోజములకు పోషణ నిచ్చి బాగుగా, మృదువుగా, అందముగా, ఆరోగ్యముగా పెంచును. నెండ్రుక లూడనీయదు. తలను, మెదడును చల్లబరచి సౌఖ్యమును గలిగించును. సుగంధపరిమళములు, దివ్యమైన ఓషధులును చేర్చబడినవి.
ధరలు:—సీసా 1-కి రు. 1—0—0 వి. పి. చార్జీ 8 ప్రత్యేకము.
3 సీసాలకు రు. 2—10—0. వి. పి. చార్జీ 12 ప్రత్యేకము.
పుష్పోద్యానవనమును జేబునం దుంచుకొనుడు
ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)
చిన్నసీసాల నెప్పు డైనను చూచితిరా?

OTTO DILBAHAR.

ఆ సీసానుండి ఒకచిన్నబొట్టును క్రింద వైచినయెడల, పుష్పవనములనుండి తాజాగా తెచ్చిన కొన్ని పేలపుష్పముల సువాసన నొసంగును.
మేము చెప్పినమాటలందు మీకు నమ్మకము లేనిచో, రెండణాల స్టాంపులను తపాలాచార్జీకొఱకు పంపి నమూనా బుడ్డిని తెప్పించికొని పరీక్షించి చూడుడు. జేబునందు పుష్పవనము నుంచుకొని ఆనందింపుడు.
మీకు పీ లగునట్లే వెలల నేర్పరిచినాము
ధరలు:— ½ ఔన్సు బుడ్డి 1-కి రు. 2—0—0. ¼ ఔన్సు బుడ్డి 1-కి రు. 1—4—0
1 డ్రాము ,, ,, రు. 0—12—0. ½ డ్రాము ,, , రు. 0—8—0
పోస్టేజి, ప్యాకింగ్, చార్జీలు ప్రత్యేకము 6 అణాలు. నమూనాసీసా 1-కి 2 అణాలు.
సోల్ ఏజెంట్సు:— ఓటో దిల్ బహార్ నమూనాలు ఒక్కొకటి 2 అణాలు.
ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండు కెమికల్ కంపెని,
285, మార్కెట్ తపాలపెట్టె నెం. 2082 బొంబాయి నెం. 2 రు.

నెహ్రూనివేదిక ఆంధ్రానువాదము
ఇట్టి యుత్తమ రాజకీయ గ్రంథ మిదివరలో వెలువడియుండలేదు. రాజ్యాంగ విధానమును తెలిసికొనగోరు ప్రతి ఆంధ్రుడును చదివితీరవలెను.
శైలి సులభము
కొలదిప్రతులు మాత్రమే మిగిలియున్నవి.
వలయువారు వెల 1-0-0 మాత్రమే తపాలా ఖర్చులు ప్రత్యేకము
మేనేజరు, ఆంధ్రపత్రికాకార్యాలయము, పోస్టుబాక్సు నెం 312, మద్రాసు,
అని వ్రాయవలెను

హిందీ గ్రంథములు
హిందీబాలశిక్ష
తెలుగు తెలిసినవారందఱును స్వయముగ హిందీ నేర్చుకొనుటకు అనుకూలించులాగున మద్రించియున్నారము. వెల 0-6-0
హిందీ మొదటివాచకము 0-6-0
హిందీభాషను ఉచ్చరించువిధములు తెనుగున వివరించియున్నది. తపాలఖర్చులు ప్రత్యేకము.
మేనేజరు. ఆంధ్రపత్రిక, మదరాస్.

శాసనముల నమలుజరుప నుద్దేశించుచుండుట

మైనరుబాలికల దురదృష్టము తొలగకుండుట

18-2-32 తేదిన, వ్యభిచారవృత్తిని, నిర్మూలించు చట్టమునుగూర్చి ప్రభుత్వమువారు చేసిన ప్రకటన కళావంతుల సంస్కరణకొరకై సేవజేయుచున్న సంస్కర్తలలో గొప్ప కలవరము, భీతి, కలిగిలచినది.

ఈ సంస్కరణ జయమునకై దేశీయుల సహాయముతో, కళావంతుల సంఘములోను, దేశములోను, యీ సంస్కర్తలు చేయుచున్న ప్రబోధము, దేశీయులకు తెలిసియే యున్నది. దేవదాసీ సంస్కరణకు పెక్కు ఆటంకములను కలుగజేయుచున్న దేవాలయ నౌకరీలను తొలగించుటకు, సెర్ య దేవాదాయ, ధర్మాదాయ సవరణ శాసనము, కొంతవరకు సహాయపడి యున్నది. గాన బ్రాథెల్సు శాసనము యీ జాతి మైనరుబాలిక, తల్లులను వ్యభిచారనరకమునుండి రక్షించుటకును యీ సంస్కరణమును జయము పొందించుటకును, పెక్కు సహాయము చేసెను. గాని, యీ సంస్కరణకు ప్రాణకుల్యమైన బ్రాథెల్సు శాసనములో అతి ముఖ్యమైన 6, 7, 8, 16 శెక్షనులను అమలంలో పెట్టజాలరని ప్రభుత్వమువారు ప్రకటనమూలముగా తెలుపుచున్నవలన, మైనరు బాలికలను సంరక్షించు శరణాలయముల స్థాపనమును చేయకుండుటకును, ఇట్టి శరణాలయములను స్థాపించిన దేశీయులకు ధనసహాయ్యముకూడ ప్రభుత్వమువారు చేయనట్లును, ప్రభుత్వ ప్రకటనము రుజువుచేయుచుండుటవల్ల బ్రాథెల్సు శాసనము చిత్తు కాగితముగా పరిగణింపబడుచున్నది.

ఈ ప్రకటనవల్ల మైనరు బాలికలను వారి తల్లిదండ్రులు వ్యభిచారవృత్తిలో దింపుటకు వెరవరే మో యని సంస్కరణాభిమానులకు గొప్ప సంశయము కలిగినది. మైనరు బాలికనువ్యభిచారవృత్తిలో దింపినతల్లితండ్రులకుయిట్టి బాలికలతో వ్యభిచరించినవారికి బ్రాథెల్సు శాసనము పూర్ణమైన శిక్షవిధించు నుద్దేశముతోనే వందలకొలది మైనరుబాలికలను కళావంతుల సాంఘికులువివాహములను చేయుచున్నారు. దేవదాసీశాసనము బ్రాథెల్సు శాసనముల సహాయముతోనే అచిరకాలములో సంస్కరణము ఉన్నతస్థానము నలంకరించినది. ఈ స్థితిలో ప్రభుత్వమువారు చేసిన ప్రకటనము యీ సంస్కరణాభివృద్ధిని భంగపరచితీరును. అతిగౌరవము గలిగిన బ్రిటిషు సామ్రాజ్యములో నున్న యీదేశములో రక్తమాంసముల నమ్ముకుని పబ్లికుగా జీవనము చేయు యిట్టిజాతియందు టింకనుఅసమంజసము. మొదటినుండియు గౌరవారోగ్య వివాహ విద్యా సుజీవనములు లేక పెక్కుకష్టపరంపరల అనుభవించుచున్న యీజాతిని రక్షించుటకై ప్రభుత్వమువారు చేసిన ప్రయత్నమిసుమంతయైనను కనుపించుటలేదు. గాన 1918వ సంవత్సరమునందు సామ్రాజ్యశాసనసభలో దేవదాసీ వ్యభిచారవృత్తినినిర్మూలింపజేయుటకై మెకంజిదాదాభాయిగా రుపసాదించిన బిల్లుకూడ ప్రభుత్వమువారి అసహాయమువలన చిన్నబిడ్డపుణము గలిగి నశించిపోయినది. పెంపుడుబాలికలనుగాని దేవదాసీ బాలికాసంతానమునుగాని వ్యభిచారనరకము పాలు కాకుండ రక్షించుటకు 372,373 ఐ పి సి శెక్షనులను అమలులో పెట్టక ప్రభుత్వమువారు ఉదాసీనముహించియుండిరి. గాన యేపాపమెరుగని యిట్టిబాలికలను రక్షించదలచిన సంస్కర్తకుగూడ సదరు శెక్షనుల విశాలమైన అవకాశము కూడ నొసగుట లేదు.

కళావంతుల సాంఘికులు పెక్కు సంస్కరణ సభలలో తమ బాలికా సంతానమును దేవాలయార్పణగాకుండ ఈ జాత్యుద్ధరణకు తోడ్పడ వలయునని ఇండియా ప్రభుత్వమువారిని వేడుకొనగ సుప్రసిద్ధసంస్కర్తలైన శ్రీయంత హరిసింగుగౌరు (యమ్. యల్. ఏ) గారు అనుగ్రహముతో 372, 373 (ఐ. పి. సి) శెక్షనులకు మైనరు బాలికలను దేవాలయములకు అర్పింపకుండ సవరణబిల్లును, సామ్రాజ్య శాసనసభలో ఉపపాదించగా నది అంగీకరింపబడి శాసనమాయెను. 1924-25 సంవత్సరములలో దానిని అమలులో పెట్టినట్టు ఇండియా ప్రభుత్వమువారు ప్రకటన చేసియుండిరి. శాసనసదరు సవరణ చట్టముయొక్క సహాయముతో దేవాలయముల కర్పణ కాకుండ దేవదాసీ బాలికలను రక్షించినట్టు కనబడదు. ఈ మొదలగు కారణములను బట్టి యీ సాంఘికులనుభవించుచున్న కష్టపరంపరలు ప్రభుత్వమువారికి గోచరించుచున్నటుల లేదు. ఎట్టకేలకు ఈ సాంఘికులు చేయుచున్న సంస్కరణ ప్రబోధమువల్లనే దేవదాసీశాసనమును గూర్చి యుండిరిగాని దానినైనను తొందరలో అమలు జరిపి యీ సంస్కరణాటంకములను తొలగింపక పోయిరి. దేవాలయార్పణపద్ధతి అటులనే యుండెను. ధర్మకర్తలనిర్బంధ మధిక మయ్యెను. ఇంతకును యీ సంస్కరణమునం దింకను ప్రభుత్వమువారు ఉదాసీనతను కలిగియుండుట సాంఘికుల ప్రారబ్ధముగాని ప్రభుత్వమువారిలోపము కాదని తలచుచున్నాము. దేవాలయములకు బాలికల నర్పించుపద్ధతినిమైనారు, తిరువాన్కూరు కొచ్చిను పురుకోటి మొదలగు స్వతంత్రసంస్థానములలో పూర్తిగ నంతమొందించిరి. నాయకాసాంఘికబాలికలను దేవాలయముల కర్పించు పద్ధతిని ముఖ్యమైన శాసనమును గావించి, యుండై పేరు ప్రాపించ్చు ప్రభుత్వమువారు అంత ముందించిరి.

[illegible]

జాన్సన్ గారి అధ్యక్షతక్రింద ఏర్పడిన ఈ సంఘముమహారు ప్రాధాన్య దేశములకు విచారణ చేయుటకై వచ్చిరి. చీనా ఫ్రాన్సు గ్రేట్ బ్రిటన్ ఇండియా జపాన్, నెదర్లాండ్సు, పర్షియా, పోర్చుగల్, సంయుక్త రాష్ట్రముల ప్రభుత్వములచే వారి వారి రాజ్యములకు, తగినట్లుగా నియమింపబడి యీ ఈ సంఘమువారు విచారణ జరిపి మిమ్మట ఇండియాకువచ్చి డిశంబరులో మద్రాసులో విచారణ గావించిరి. యీ సంఘము వ్యభిచారవృత్తిని నిర్మూలనము చేయుటకై గొప్ప ప్రయత్నము జరుగు చున్నను గూడ యీ ప్రభుత్వమువారు తాటస్థ్యము వహించుట శోచనీయము. కావున దయతో దేవదాసీశాసనమును అచిరకాలములో అమలు జరుపుట పూర్తి చేసి, ప్రభుత్వమువారు వదలకొనిన శరణాలయములకు సంబంధించిన శెక్షనులతోసహా బ్రాథెల్సు శాసనమును పూర్తిగా నమలు జరిపి, యీ జాతి నుద్ధరించవలయు నని మద్రాసు ప్రభుత్వమువారిని, వ్యభిచారవృత్తిని, నిర్మూలించు చట్టమునుగురించి 13-2-32 తేదికల ప్రభుత్వప్రకటనమును అనుగ్రహము గలిగి ఉపసంహరించుకొనునట్లు ప్రభుత్వమువారిని చేసి యీ సంస్కరణకు తోడ్పడవలయునని శాసనసభ్యులను మిక్కిలి ప్రార్థించుచున్నాను.

ధరణికోట నాగభూషణమ్మ.

నిఖిల భారతాయుర్వేద విద్యాపీఠపరీక్షలు

ఈ పరీక్షలు ఆయాకేంద్రములయందు యీదిగువ విధముగజరుగును

పరీక్షాప్రారంభదినము మార్చిమాసముయొక్క చివర గురువారము (ది 31-3-32)

పరీక్షావిషయములు

తేది	వారము	కాలము	ఆచార్య విశారద భిషక్ పరీక్ష	పరీక్ష	పరీక్ష
31-3-32	గురు	ప్రాతః	వ్యవహార	స్వస్థ	స్వస్థ
		సాయం	రోగ	రోగ	రోగ
1-4-32	శుక్ర	ప్రాతః	కౌమార	శారీర	శారీర
		సాయం	ప్రసూతి	ద్రవ్య	ద్రవ్య
2-4-32	శని	ప్రాతః	కాయ	కాయ	కాయ
4-4-32	సోమ	ప్రాతః	రస	రస	రస
		సాయం	శల్య	శల్య	శల్య
5-4-32	మంగళ	ప్రాతః	నాసప	అగద	అగద
		సాయం	చరక	ప్రసూతి	మాఖిక
6-4-32	బుధ	ప్రాతః	సుశ్రుత	తర్క	
				సాంఖ్య	
		సాయం	అష్టాంగ	మాఖిక	
			సంగ్రహ		
			మాఖిక		

పరీక్షాసమయము ప్రాతఃకాలము గం॥ 9 మొ॥ 12 ల వరకు.

అపరాహ్ణము గం॥ 1 మొ॥ 4 ల వరకు.

పైన చూపినప్రకారం అన్నిపరీక్షలు ప్రతి దినము జరుగును.

తనయొక్క క్రమాంకము, మాఖిక పరీక్షా సమయము స్థానము మొదలుగాగల విషయములు కేంద్ర వ్యవస్థాపకులవలన తెలిసికొనవలయును. వారివలననే ప్రవేశానుమతి పత్రమునున్నూ (హాల్ టికెట్) తీసికొనవలయును.

ఆంధ్రప్రాంత కేంద్రములు : బెజవాడ రాజమండ్రి, మద్రాసు.

ఉపకేంద్రములు : నెల్లూరు, నంద్యాల,

కేంద్రవ్యవస్థాపకులకు ప్రవేశానుమతిపత్రము (హాల్ టికెట్) ను చూపి పరీక్షాలయమును ప్రవేశింపవలెను. అచ్చటి పరీక్షానియమానుసారముగనే ప్రవర్తింపవలెను.

ఉత్తరపుస్తకములను, శిరాబుడ్లను, అద్దుకు కాగితములను కేంద్రవ్యవస్థాపకులు యిచ్చెదరు.

కేంద్ర వ్యవస్థాపకులు:—మ. రా. రా. డాక్టర్ గండికోట శ్రీనివాసరావుగారు, రాజమండ్రి, నోరి రామశాస్త్రిగారు, ఆయుర్వేద నిలయము, బెజవాడ, డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు, మద్రాసు, పండిత గాజులపల్లి హనుమచ్ఛాస్త్రిగారు, మూలపేట, నెల్లూరు, టి. రామభద్రయ్యగారు, నంద్యాల.

నోరి రామశాస్త్రి,

ఆంధ్రవైద్యమండలి అధ్యక్షులు,

ఆయుర్వేదనిలయము-బెజవాడ 24-3-32.

సంతానం పుట్టకుండా 106-1

'కాంట్రాసెప్టిన్' ఒక్కటే

సులభమైన సురక్షితోపాయము

16 మోతాదులట్యూబు 1-12-0

ట్యూబులకు ఇతర వివరములకు:-

బి. రామచంద్రరావు, 153 బ్రాడ్వే, మద్రాసు.

సోల్ ఏజెంటు

ది సోషల్ హైజీన్

సిండికేట్.

ఇతర కమిషన్ ఏజంట్లు జిల్లాస్థులవద్దకూడదొరుకును.

వజ్రగుళికలు

[illegible] 1-0-0. [illegible] : [illegible], మద్రాసు.

(P. N. A.)

ఎ. కోలంగారు:—మదరాసు నదరను మహారటా రైల్వేఏజంటుగ నియమింపబడిరి.



(P. P. B.)

యావత్రవంచపు మహమ్మదీయసభ—మదరాసుశాఖ:—సి. అబ్దులు హకీముసాహేబుగారి అధ్యక్షతను సాపింపబడెను.

చూచ్చగోదావరిజిల్లా

అమలాపురంతాలూకా

బండారులంకగ్రామంబున జరిగిన

శ్రీమదుమారామలింగేశ్వర ప్రతిష్ఠామహోత్సవము

13-3-1932 సం॥ రం ఆదివారము

శ్రీమదుమారామలింగేశ్వర ప్రతిష్ఠాలయావరణంబున చిత్రతరమైన రంగుల బెండాలతోను, పచ్చనితోరణంబులతోను నలంకరింపబడిన పందిళియందు పెక్కుతావులనుండి విచ్చేసిన దేవాంగ మహాశయులచే మహాజనసభ జరుపబడి సుమారు 2000 జనులచే శ్రీకృష్ణాజిల్లా బందరు తాలూకా పెడనగ్రామ వాస్తవ్యులు యూనియన్ బోర్డు ప్రెసిడెంటు బ్రా॥ వే॥ భట్టజ్ఞాన కోటయ్యగారిని అధ్యక్షునిగా నెన్నుకొనిరి. పెల్లూరు వాస్తవ్యులు బ్రా॥ వే॥ చంద్రమౌళీశ్వర సిద్ధాంతిగారు గీర్వాణభాషతో నతిమృదుమధురముగ దైవప్రార్థన గావించిరి. పిమ్మట గుంటూరుజిల్లా దేవాంగపేట వాస్తవ్యులు బ్రా॥ వే॥ అష్టావధాని (బాలకవి) పింజల సుబ్రహ్మణ్యంగారిచే వ్రాశింపంచిన బండారు లంకపురీ రామలింగేశ్వర స్తుతి ఆశీర్వచనగర్భితషోడశదళపద్మ బంధమున్ను మోరిగ్రామ వాస్తవ్యులు శ్రీ బాలగంధర్వ నాట్యమండలి సభ్యులతరఫున మోరి గ్రామ సెహ్రూ స్కూలు ఉపాధ్యాయులైన బ్రహ్మశ్రీ వేళ్ల సాంబశివరావుగారిచే వ్రాయబడిన యభినందన పద్యములున్ను శ్రీచంద్ర మౌళీశ్వర సిద్ధాంతిగారిచే చదువబడెను. బండారు లంక దేవాంగసంఘము తరఫున జగ్గన్నపేటవాస్తవ్యులు బ్రా॥ బాలకవి గుంటు వీరభద్రయ్యగారిచే బ్రా॥ జాన మూలయ్యగారి కొసంగిన యభినందన పద్యరత్నములున్ను, దేవస్థాన కాశీర్వచన పద్య రత్నములున్ను చదువబడెను. బ్రా॥ శ్రీ॥ గో॥ చంద్ర మౌళీశ్వర సిద్ధాంతిగారు ప్రథమమున శ్రీ సిద్ధాంతిగారికి జ్యోతిషశాస్త్రమందు గురువులైన పుల్లేటికట్టు వాస్తవ్యులు శ్రీ॥ శ్రీ॥ బ్రా॥ వే॥ లక్ష్మీ శ్రేష్ఠి కాళహస్తీశ్వర సిద్ధాంతిగారు దివంగతులగుటకు వారి యాత్మకు శాంతియు, వారి కుటుంబమునకు సానుభూతియు దెలిపి, భక్తి, నీతి, సంఘశ్రేయస్సులనుగురించి శ్రుతి, స్మృతి, పురాణేతిహాసములతో, మృదు మధుర వాక్సుధారసంబున గంభీరోపన్యాసంబు గావించి ప్రేక్షకుల నానందసాగరంబున నోలలాడించిరి. శ్రీ యధ్యక్షులవారి యంతోపన్యాసముతోను, జయజయధ్వానములతోను సభ ముగింపబడెను. పెక్కు ప్రాంతములనుండి విచ్చేసిన ప్రముఖులకు వివిధ పదార్థములతో భోజనాదిసౌకర్యము లొనర్చి సంతోషభరితుల గావించినకార్యకర్తల నెంతయు శ్లాఘింపవలసియున్నది.

14-3-1932 సం॥ రం సోమవారము

ఉదయం గ 8-58 లకు పాలకొల్లు వాస్తవ్యులను బ్రా॥ జాన మూలయ్యగారిచే శ్రీ రామలింగేశ్వర ప్రతిష్ఠయున్ను బ్రా॥ ఉప్పుగంటి తాతయ్యగారిచే పార్వతీప్రతిష్ఠయున్ను బ్రా॥ ఉ॥ అగ్గన్నగారిచే నందీశ్వర ప్రతిష్ఠయున్ను బ్రా॥ యాళ్ల నాగలింగంగారిచే విఘ్నేశ్వర ప్రతిష్ఠయున్ను బ్రా॥ లక్ష్మీశ్రేష్ఠి రామలింగంగారిచే చండీశ్వరప్రతిష్ఠయున్ను బ్రా॥ ఉ॥ వీరన్నగారిచే శిఖరప్రతిష్ఠయున్ను బ్రా॥ పిచ్చికవెంకన్నగారిచే ధ్వజప్రతిష్ఠయున్ను దేవాంగకుల గురుసార్వభౌము లగు బ్రా॥ వే॥ కాయపర్తి నాగలింగస్వాములవారి చతుర్థపుత్రులు బ్రా॥ వే॥ కుమార మల్లికార్జున యేకోరామాచార్యులవారు యాగ కర్తృత్వము వహించి పదరు ప్రతిష్ఠలను నిర్విఘ్నముగా కొనసాగించిరి. తత్సమయంబున మంగళవాద్యములు అధికజనుల జయజయధ్వానములు భూనభోంతరాళముల ప్రతిధ్వనించె. తదుపరి అన్యగ్రామములనుండి విచ్చేసిన మహాజనులు యీ గ్రామవాసులు సుమారు 10000 మందికి ఏవిధమయిన కొఱత లేకుండ సతిరుచికర శాక పాకాదులతోను, పిండివంటలతోను సంతర్పణ గావింపబడెను. పిమ్మట నిన్నుజాతీయులకు అన్నదానము గావింపబడెను. అటుపిమ్మట గం 4 లకు శ్రీ దేవస్థానపుల ఛాయా పటమున్ను, మహాజనసభ ఛాయాపటమున్ను తీయబడెను. అనంతరం గం 4-45 లకు దేవాంగ కులగురు బ్రా॥ వే॥ కాశీ కుమార యేకోరామాచార్యులవారి యధ్యక్షతను మహాజనసభ జరుపబడెను. పెడనగ్రామ వాస్తవ్యులు బ్రా॥ [illegible] నాగలింగ [illegible] గారు బెజ

(P. P. B.)

యావత్రవంచపు మహమ్మదీయసభ—మదరాసుశాఖ:—సి. అబ్దులు హకీముసాహేబుగారి అధ్యక్షతను సాపింపబడెను.

వాడనుండి వ్రాసిపంపిన యభివందనకవితా నవరత్నమాల బ్రా॥ బాలకవి గుంటు వీరభద్రయ్యగారి చేతను మోరిగ్రామవాస్తవ్యులు బ్రా॥ చింతా వీరభద్రయ్యకవిగారిచే వ్రాయబడిన గద్యపద్య వ్యాసము బ్రా॥ పి॥ సుబ్రహ్మణ్యంగారిచేతను సు. రా. రా. శ్రీ ముప్పర సోమరాజుగారున్ను సు. రా. శ్రీ అకాశపు సూర్యనారాయణగారున్ను వ్రాసిన పోస్టులు యుత్తరములు బ్రా॥ చింతాశివాచార్యులుగారిచేతను చదువబడెను. అటుపిమ్మట భక్తినిగురించి మోరి వాస్తవ్యులు బ్రా॥ చింతాశివాచార్యులుగారున్ను సత్యశౌచములను గురించి అమలాపురం వాస్తవ్యులు బ్రా॥ జాలపైడయ్యగారున్ను బాలవితంతూ ద్వాహమునుగురించి వ్రాతిమూలకముగా రామచంద్రపురం తాలూకా తెల్లసాపరం గ్రామవాస్తవ్యులు బ్రా॥ గంపల పద్మనాభంగారున్ను వితంతూద్వాహ నిరసనమును గురించి బండారులంక వాస్తవ్యులు బ్రా॥ మాడ సుబ్రహ్మణ్యంగారున్ను యుపన్యసించిరి. అనంతరం భక్తిజ్ఞాన శ్రీ నీతులను గురించి బ్రా॥ వే॥ గో॥ చంద్రమౌళీశ్వర సిద్ధాంతిగారిచే శ్రుతి స్మృతి పురాణేతిహాసములతో గంభీరోపన్యాసము విపులముగా నొసంగబడి ప్రేక్షకులను కాలపరిమితి విశదీకరింపని మహాసంద్రాబ్ధిని నోలలాడించి విరమించగా ప్రేక్షకులు తనివిదీరక మరల గోరగా శ్రీ చంద్రమౌళీశ్వర సిద్ధాంతిగారు మరల గంభీరోపన్యాసము గావించి ప్రేక్షకులను తన్మయచిత్తుల గావించిరి. అనంతరం బ్రా॥ వే॥ భట్టజ్ఞాన కోటయ్యగారు స్వానుభవమయిన కొన్ని సంగతులు మన జాతీయ పురోభివృద్ధికరములున్నూ, వితంతూద్వాహ, నావికాయాన మా మోదవ్యాసము గావించి ప్రేక్షకుల చిత్తంబు రంజింపజేసి యనంతరము యీ ప్రతిష్టాపకులు బండారులంకవాస్తవ్యులు వచ్చిన మహాజనులకు నొసంగిన సన్మానగౌరవములను శ్లాఘించగా జయజయధ్వానములతో సభ ముగింపబడెను.

డాక్టరు లక్ష్మీశ్రేష్ఠి పట్టయ్యశర్మ,

కార్యదర్శి మోరి రాజమోలంతాలూకా,

[illegible] తూర్పుగోదావరిజిల్లా.

నోటీసు

ఇందువల్ల తెలియజేయున దేమనగా, యీ బోర్డు క్రిందనున్న ఎలిమెంటరీ పాఠశాలలకు కావలసిన ఫర్నిచర్‌ను సరఫరా చేయుటకు సీలు టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచే 11-4-1932 తేదీ సాయంత్రం 5 గంటల వరకు అందుకొనబడును. ఇందుకు సంబంధించినవివరములు వగైరాలుకావలసినవారు బెజవాడ తాలూకాబోర్డు ఆఫీసులో ఆఫీసు గంటలలో తెలిసి కొనవచ్చును.

ఆర్. యస్. వి. పాపయ్యారావు

బెజవాడ ఆఫీసు 22-3-32 } ప్రెసిడెంటు, తాలూకాబోర్డు, బెజవాడ.

దుర్గామెడికల్ హాల్

గవర్నరుపేట, బెజవాడ.

గనేరియా మిక్చర్

గ్యారంటీగా 3 రోజులలో కుదుర్చును.

(1) ఈ మందు మొగరోగములను నివారించి మూత్రము విడుచుచున్నప్పుడు గలుగు పోటు, మంట, చురుకును యింజక్షనులతోను పిచికారీలతోను నిమిత్తము లేకుండ తప్పక కుదుర్చును.

పీసా 1-8 రు. 3-0-0.

ప్రచారి

(2) స్త్రీలకు తలుపుగ నుండివించిడి శ్వేతరక్తమును నివారించును. ఋతుదోషమును నివారణ చేసి ఋతుస్రావమును సహజస్థితికి తెచ్చి గర్భశోకమును నివారించును నిచ్చును. వెల పీసా 1 కి రు 1-8-0.

పోస్టుఖర్చులు ప్రత్యేకము

దొరుకును స్థలము

(3) [illegible]

[illegible] 1-0-0.

ఎవరికైనా పంపబడును.

వైశ్యమహాసభ మహానందిక్షేత్రము

ఈ మహాక్షేత్రమున మహాశివరాత్రి మహోత్సవ సమయమున నంద్యాలపట్టణవాసులైన వైశ్యసంఘమువారిచే యేర్పరచిన సనాతన ధర్మసభకు మా ఆహ్వానము నంగీకరించి గుంటూరుపట్టణవాసులైన బ్రహ్మశ్రీ మద్ది వెంకటసుబ్బయ్యగారు సభాధ్యక్షులుగాను, శ్రీమాన్ దాచేపల్లి రామబ్రహ్మార్యులవారు ఉపన్యాసకులుగాను వారిసొంత మోటారుకారులో వైశ్యగురుకుల విద్యార్థులతోను యింకా కొందరి మిత్రులతో ఈసభ కరుదెంచి యుండిరి.

సభాకార్యక్రమము

5—3—1932

సాయంత్రం 3 గంటలకు సభాప్రారంభమైనది. ఆ సభకు అనేకులు దేశదేశాంతరముల నుండి శుభామణులను విచ్చేసియుండిరి.

గుంటూరుపట్టణ వైశ్య గురుకులాశ్రమ విద్యార్థులచే దైవప్రార్థనము వేదపఠనముచే ప్రారంభింపబడెను. తదుపరి అధ్యక్షులవారు పూలమాలాకృతులై సభాపీఠికనలంకరించి తమ ప్రారంభన్యాసమును గావించిరి. తదుపరి గురుకులవిద్యార్థి చిలకల వేంకటేశ్వర్లు అను విద్యార్థి శ్లోకములు చదువబడెను.

తదనంతరము శ్రీమాన్ దాచేపల్లి రామబ్రహ్మార్యులవారు పురాణోక్తమునకును వేదోక్తమగల తారతమ్యములను నిదర్శనములతో వివరించిరి. అనంతరము గురుకుల విద్యార్థులచే అవధానమును జండావధానమును ప్రదర్శింపబడెను. అప్పటికే కాలాతీతమయినందున నాటి సభ ముగింపబడెను.

6-3-32

సాయంత్రము 3 గంటలకు సభ ప్రారంభమయ్యెను. ఆసభకు శ్రీ పురుషోత్తములు అధ్యక్షులు వచ్చియుండిరి. ప్రథమమున గురుకులవిద్యార్థులచే దైవప్రార్థనము గావింపబడెను. తదనంతరము వేమూరు వెంకటప్పయ్యగారు (గురుకులాశ్రమ కార్యదర్శి) మనపూర్వీకులు కన్యకాపరమేశ్వరియొక్క ధీరత్వమును అప్పుడు మనవారలు గావించిన ధైర్యమును గురించి యు మాటలాడిరి. అనంతరము శ్రీమాన్ దాచేపల్లి రామబ్రహ్మార్యులవారు దైవప్రార్థనచే ఉపన్యాసమును ప్రారంభించిరి. ఉపనయనము సంధ్యావందనము గర్భాధానము ప్రత్యాబ్దికము శాంతి అమావాస్యతిర్పణము మొదలుగాగల విషయములను గురించి అతి విపులముగా సుమారు కాలము శ్రోతలకు మనోరంజకముగా ఉపన్యసించిరి. అనంతరము బ్రహ్మశ్రీ గురునాథంగారు దశాహశౌచమును గురించి మాట్లాడిరి. తదుపరి అధ్యక్షులవారు సభముగా తాను జాతి సేవకుడననియు నా పరమావధియనియు ఈ అవైదికపు మాపునిమిత్తము తప్పక తాము బ్రతుకనియు సెలవిచ్చిరి. అంతి శ్రీమాన్ రామబ్రహ్మాచార్యులవారు ఈ క్రింద తీర్మానములను ఉపపాదించిరి.

1. వైశ్యులెల్లరు దురాచారములు మానుటవలని వేదవిధిగ సర్వకర్మలు జరుపుకొనునని యీసభవారు తీర్మానించుచున్నారు.

2. వైశ్యబాలురకు 8,12 వత్సరాలకు లేక 16 సంవత్సరములవరకు వివాహము నమగావించుటయే తీరవలయునని తీర్మానించుచున్నారు.

3. రజస్వలావివాహమును పురాతనాచారమును, హిందూశాస్త్రవిరుద్ధమైనదిగనుక ఈచట్టమును వెంటనే రద్దుపరచవలసినదని ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

4. అపరకర్మను సశాస్త్రముతో పిండదాన భాగమంత్రములు వలయునని యీసభవారు తీర్మానించిరి.

5. ప్రత్యాబ్దికములను ఆయా సన్నరూపమునే తప్పక చేయవలసినదని యీసభవారు తీర్మానించుచున్నారు.

6. వేదసంస్కృతములు అభ్యసించుటకు కులములను, విద్యాలయములను